# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజులా దాసు

తెలంగాణ ఆదివారం, 14 - సెప్టెంబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 47 పేజీలు 08 వెల : 6/-


## ఎస్ఐఆర్‌పై తుదినిర్ణయం మాదే




### సుప్రీంకోర్టుకు తెలిపిన ఎలక్షన్ కమిషన్

**న్యూఢిల్లీ :** ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)ను ఎప్పుడు, ఎలా నిర్వహించాలనేది పూర్తిగా తమ అధికార పరిధిలోనే ఉంటుందని సుప్రీంకోర్టుకు ఎలక్షన్ కమిషన్ స్పష్టం చేసింది. అలాగే, ఎస్ఐఆర్ ప్రక్రియను ముమ్మరంగా నిర్వహించాలా లేదా కుదించి నిర్వహించాలా అనే నిర్ణయం 'పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది' అని తెలిపింది. ఎస్ఐఆర్ ప్రక్రియను తమ 'ప్రత్యేక అధికార పరిధి'కి వదిలివేయాలని ఎలక్షన్ కమిషన్ సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేసింది. ప్రజాప్రాతినిధ్య చట్టం 1950, ఎన్నికల నియమాల నమోదు 1960 చట్టాలు ఎస్ఐఆర్ సమయంపై పూర్తి విచక్షణను ఎలక్షన్ కమిషన్‌కు కట్టబెట్టాయని తెలిపింది. దేశ ఓటర్ల జాబితాలో నమోదైన విదేశీ చొరబాటుదారులను గుర్తించి, బహిష్కరించడానికి దేశవ్యాప్తంగా 'క్రమం తప్పకుండా' ఎస్ఐఆర్‌ను నిర్వహించాలని ఎలక్షన్ కమిషన్‌కు ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారించింది. ఈ విచారణలో ఎలక్షన్ కమిషన్ పైవిధంగా స్పందించింది. దేశ వ్యాప్తంగా క్రమం తప్పకుండా ఎస్ఐఆర్‌ను నిర్వహించాలనే ఆదేశం ఎన్నికల కమిషన్ యొక్క ప్రత్యేక అధికార పరిధిని అతిక్రమిస్తుందని స్పష్టంగా సమాధానం ఇచ్చింది. ఒక వైపు బీహార్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియపై వివాదం కొనసాగుతున్న సమయంలో ఈ పిటిషన్ విచారణ జరగడం విశేషం. అయితే, 2026 జనవరి 1 అర్హత తేదీగా దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ ఉంటుందని ఎలక్షన్ కమిషన్ నిర్ధారించింది. 2026 జనవరి 1ను దేశవ్యాప్తంగా అర్హత తేదీగా సూచిస్తూ ఓటర్ల జాబితాల ఎస్ఐఆర్ కోసం తక్షణ ముందస్తు కార్యకలాపాలను ప్రారంభించాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల అధికారులకు జులై 5న ఒక లేఖ రాసినట్టు ఈసీ కోర్టుకు తెలియజేసింది. అలాగే, దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్‌ను నిర్వహించడానికి సన్నాహక చర్యలను మరింత బలోపేతం చేయడానికి, సమన్వయం చేయడానికి ఈ నెల 10న న్యూఢిల్లీలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల సీఈవోలతో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు కూడా ఈసీ తెలిపింది.





## మైనార్టీ డిక్లరేషన్ హుళిక్కేనా?

- బిసి డిక్లరేషన్ సభ వాయిదా.. ముస్లిం డిక్లరేషన్ సభ ఎప్పుడు?
- ముస్లిం డిక్లరేషన్.. మాటలకే పరిమితం?
- హామీ ఇచ్చి.. అమలులో జీరో?
- రాహుల్ హామీ.. రేవంత్ కేబినెట్‌లో ప్రాతినిధ్యం లేని మైనార్టీలు
- మైనార్టీలకు పేరుకే సంవత్సరానికి 4వేల కోట్ల బడ్జెట్ ఖర్చు ఎక్కడ?
- అబ్దుల్ కలాం తౌఫా-ఏ-తాలీం కింద ఉన్నత విద్యకు స్కాలర్ షిప్పులు?
- మైనార్టీల వివాహాలకు 1.60 లక్షలు, మైనార్టీ ఉద్యోగ యువతకు 1000 కోట్ల సబ్సిడీ రుణాల మంజూరు
- సచార్, సుధీర్ కమిటీ సిఫారసులు బుట్టదాఖలు




టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి.

తెలంగాణ రాష్ట్రంలో 2023లో జరిగిన ఎన్నికల సందర్భంగా రాష్ట్రానికి కాంగ్రెస్‌ని గెలిపించేందుకు రాహుల్ గాంధీ 9నవంబర్ 2023న నిర్వహించిన ప్రచార సభలో మైనార్టీ డిక్లరేషన్, 10 న నిర్వహించిన ప్రచార బహిరంగ సభలో బీసీ డెకరేషన్ ప్రకటించి అమలు చేస్తామని హామీ విషయం తెలిసింది. కాంగ్రెస్ అఖండ విజయం సాధించింది. ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మంత్రివర్గంలో మైనార్టీల ప్రాతినిధ్యం లేకుండా కొనసాగుతుంది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అధినేత అధినేత రాహుల్ గాంధీ, సచార్ కమిటీ సిఫారసులు, సుధీర్ కమిటీ నివేదికలలో పొందుపరిచిన అంశాలను ప్రస్తావిస్తూ రాష్ట్ర మైనార్టీలకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలను అమలు చేయడంలో పక్షపాత ధోరణి అవలంబిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా 18 నెలల కాంగ్రెస్ మంత్రివర్గంలో మైనార్టీ కమ్యూనిటీ చెందిన మంత్రి నియమించక పోవడమే గాక, సాక్షాత్తు రాష్ట్ర పార్టీ కార్యాలయం కేంద్ర బిందువైన జిల్లా గాంధీభవన్ లో రాష్ట్ర మైనార్టీ అధ్యక్ష పదవినీ నియమించక పోవడంతో ముస్లింల ప్రాతినిధ్యం మొదటిసారి లేకుండా పోయిందని రాష్ట్ర మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి రఫీయుదిన్ హెూరి, మొహమ్మద్ సిరాజుద్దీన్, మహమ్మద్ షానూర్ బాబా లు ఆవేదన వ్యక్తపరిస్తున్నారు.

మిగతా 8లో..



## దేశవ్యాప్తంగా కాకర్స్‌లను నిషేధించాలి

### వాయుకాలుష్యం విపరీతంగా పెరుగుతుంది

### సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి

దేశవ్యాప్తంగా దీపావళి పండుగ సందర్భంగా కాల్చడంపై దేశ అత్యున్నత న్యాయ స్థానమైన సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలను చేసింది. దీపావళికి దేశ రాజధాని ఢిల్లీ పెద్ద ప్రాంతాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా బాణసంచార వ్యాపారాలను నిషేధించాలని సుప్రీంకోర్టు శుక్రవారం వేలువరించిన తీర్పులో సూచించింది. దేశంలో అనేకచోట్ల క్రాకర్స్ బాణసంచార విపరీతంగా కాల్చడం వల్ల వాయు కాలుష్యం విపరీతంగా పెరిగి పోతుందని, అందుకే దేశవ్యాప్తంగా బాణ సంచారం కాల్చడం నిషేధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి తన తీర్పులో స్పష్టం చేసింది. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దీపావళి సీజన్ కన్నా ముందు బాణ సంచార అంశాన్ని సుప్రీం కోర్టు విచారించింది. గత ఏప్రిల్ 3న ఢిల్లీ ఎన్‌సిఆర్ ప్రాంతాలలో భానసంచార అమ్మకం నిలువల రవాణా,

మిగతా 8లో..

## చుక్కనీటినీ వదలొద్దు

- కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా సాధించి తీరాలి
- ట్రిబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపించాలి
- ఆధారాలన్నింటినీ న్యాయ నిపుణులకు ఇవ్వండి
- న్యాయనిపుణులు, ఇరిగేషన్ ఇంజినీర్లతో సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నికర, మిగులు, వరద జలాలు ఏదైనా సరే కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాలో చుక్కబొట్టును కూడా వదులకుండా సాధించి తీరాలనీ, తెలంగాణకు 904 టీఎంసీల నీటి వాటాను సాధించుకునే ందుకు కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపించాలని న్యాయనిపుణులకు రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సూచించారు. అందుకు అవసరమైన ఆధారాలన్నీ వెంటనే సిద్ధం చేసి న్యాయ నిపుణులకు అందించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. విచారణకు నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్వయంగా హాజరవుతారని తెలిపారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఢిల్లీలో కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ విచారణలో తెలంగాణ తుది వాదనలు వినిపించాల్సి ఉన్న నేపథ్యంలో శనివారం హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంట్‌లో సీఎం సమీక్ష నిర్వహించారు. అందులో మంత్రి ఉత్తమ్‌కు మార్‌రెడ్డి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సీఎస్. వైద్యనాథన్, కేంద్ర జలసంఘం మాజీ చైర్మెన్ కె.వోహ్రా, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనా థ్ దాస్, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్‌బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సీ అంజద్ హుస్సేన్, సీఎంవో కార్యద ర్శి మాణిక్‌రాజ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

904 టీఎంసీల కోసం పట్టుబట్టండి : ఇంతకాలం కష్ణా నదీ జలాల్లో జరిగిన అన్యాయానికి అడ్డుకట్ట వేసి, రావాల్సిన ప్రతి నీటి బొట్టును దక్కించుకునేందుకు అవసరమైన సాక్ష్యాధారాలన్నీ ట్రిబ్యునల్‌కు సమర్పించాలని సీఎం సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో కష్ణా జలాల వినియోగంలో తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోకుండా వ్యవహరించటంతో ఈ పరిస్థితి వచ్చిందన్నా రు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటి వరకూ కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులు, తలపెట్టిన ప్రాజెక్టులు, అసంపూర్తి ప్రాజెక్టులు, నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టుల వివరాలన్నింటినీ ట్రిబ్యునల్ ముందు ఉంచాలనికోరారు. ఉమ్మడి రాష్ట్రంలో జారీ చేసిన జీవోలు, మెమోలు, డాక్యుమెంట్లన్నింటినీ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం కృష్ణా జలాల్లో రావాల్సిన నీటి వాటాలను సాధించకపోగా ఏపీకి 512 టీఎంసీలు కట్టబెట్టి 299 టీఎంసీల వాటాకు ఒప్పుకొని తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ప్రస్తావించారు. గత సీఎం కేసీఆర్ 299 టీఎంసీల వాటాకు ఒప్పుకున్న విషయాన్ని ఏపీ ఇప్పుడు ట్రిబ్యునల్ ముందుకు తెచ్చిందనే విషయాన్ని న్యాయ నిపుణులు సీఎంకు వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కృష్ణాపై తలపెట్టిన పాలమూరు ఎత్తిపోతల నుంచి డిండి వరకు ప్రాజెక్టులన్నింటినీ పెండింగ్‌లో పెట్టి నీటి వాటాల విషయంలో తీరని ద్రోహం చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. దిగువ రాష్ట్రాల హక్కులతో పాటు నదీ వాటాల పంపిణీ న్యాయ సూత్రాల ప్రకారం కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి కృష్ణాలో 904 టీఎంసీల నీటి వాటా రావాల్సి ఉందనీ, అందుకు అనుగుణంగా వాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

మిగతా 8లో..



## ఉపపోరు తప్పదు

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ జోస్యం చెప్పారు. శనివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జరిగిన భా రీ బహిరంగ సభలో గద్వాల మాజీ మున్సిపల్ చై ర్మన్ బిఎస్ కేశవ్‌తో పాటు పది మంది మాజీ కౌ న్సిలర్లు, నియోజకవర్గంలోని మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ జడ్‌పిటిసిలు పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ సం దర్భంగా కెటిఆర్ మున్సిపల్ మాజీ ఛైర్మన్ బిఎస్ కేశవ్, మాజీ జడ్‌పిటిసి పద్మ వెంకటేవ్వర్ రెడ్డిలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంత రం ఆయన బహిరంగ సభలో మాట్లాడుతూ ..బిఆర్ఎస్ తరఫున పోటీ చేసి, గెలిచి, పార్టీ మారిన ఆ పది మంది ఎంఎల్‌ఎల భరతం పట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు.సిఎం రేవంత్‌రెడ్డికి దమ్ము, ధైర్యం ఉంటేవారి దగ్గర రాజీనామా చేయించాలని సవా ల్ చేశారు. గద్వాల ఎంఎల్ఎ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఎంపి ఎన్నికల సమయంలో తనను కాంగ్రెస్ లో చేరమని ఒత్తిడి చేస్తున్నారని, కానీ రైలు కింద తలకాయ పెట్టి చనిపోతానే తప్ప ఆ పార్టీలో చేరే ముచ్చట లేదని చెప్పి.. ఇప్పుడు రేవంత్ రెడ్డి సం కన ఎక్కి సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడని మం డిపడ్డారు. ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వలే, రూ.4000 పెన్షన్ ఇవ్వలే, ఆడ బిడ్డలకు రూ.2,500 ఇవ్వలే, షాదీముబారక్, కళ్యాణలక్ష్మికి తులం బంగారు ఇవ్వలే, రూ.2 లక్షల రుణమాఫీ చేయలే, రోడ్లు బాగుపడలే

మిగతా 8లో..

TIMES OF VARTHA (14-09-2025)m_times of varha main (13-2).qxd 9/14/2025 8:09 AM Page 2

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## జోస్ ఆలుక్కాస్ సామాజిక సేవలు అభినందనీయం

**నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ఎంపీ అర్వింద్ ధర్మపురి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




సమాజంలో విద్య వైద్య రంగాలకు జోస్ ఆలుక్కాస్ సంస్థ చేస్తున్న సేవ కార్యక్రమాలు అభినందనీయమని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి కొనియాడారు. శనివారం జోస్ ఆలుక్కాస్ జువెలరీ షోరూం 3వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ అర్వింద్ ధర్మపురి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా జిల్లాలోని ప్రాధాన్యతా రంగాలైన ఆసుపత్రులకు, పాఠశాలకు అవసరమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ సమకూర్చడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం మూడో వార్షికోత్సవ పురస్కరించుకొని చేపడుతున్న కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా నిలవడం గర్వకారణం అన్నారు. నాలుగు ప్రభుత్వ పాఠశాలకు సుమారు రూ.6 .96 లక్షల విలువగల కంప్యూటర్ లు, డిజిటల్ టీవీ, తాగునీటి శుద్ధి యంత్రం లాంటి మౌలిక సదుపాయాలు కల్పనకు నిధులు వెచ్చించడం హర్షణీయం అన్నారు. ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. బంగారు, వజ్రాభరణాల వ్యాపారంలో నమ్మకమైన సంస్థగా ప్రఖ్యాతి గడించిన జోస్ ఆలుక్కాస్ జువెలరీ షోరూం వ్యాపారంలో అభివృద్ధి చెంది సమాజసేవలను విస్తరించాలని కోరారు. ప్రతి ఒక్కరు సంస్థ చేస్తున్న సేవలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజసేవలో వివిధ రంగాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మూడో వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 13 నుంచి 19 వరకు ప్రత్యేక ఆఫర్లు అందజేస్తున్నామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ప్రతి రూ. 75 వేల విలువగల బంగారు ఆభరణాలు కొనుగోలు పై ఒక గోల్డ్ కాయిన్ ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం వివిధ పాఠశాలకు ఎంపీ చేతుల మీదుగా సి ఎస్ ఆర్ ఫండ్ చెక్కులను అందజేశారు. కేక్ కట్ చేసి మూడో వార్షికోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ దనిష్ , అసిస్టెంట్ మేనేజర్ సజయ్, అకౌంట్స్ మేనేజర్ జితిన్, పి ఆర్ ఓ పిప్పెర నరేందర్, సిబ్బంది, ప్రతినిధులు పాల్గొన్నారు.

## సింగరేణి యాజమాన్యం మొండి వైఖరి విడనాడాలి

**కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి**

**యాజమాన్యం విధానాలతోనే స్ట్రక్చర్ సమావేశం బహిష్కరణ**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-.
సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కరించడంలో సింగరేణి యాజమాన్యం మొండి వైఖరిని అవలంబిస్తుందని యాజమాన్యం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం యాజమాన్యంతో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ నిర్వహించిన సిఎండి స్థాయి స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్య నారాయణ తెలిపారు. ఏరియాలోని కేకే 5 గని పై శనివారం యూనియన్ ఆధ్వర్యంలో గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ అధ్యక్షతన ద్వార సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, యాజమాన్యం మొండి వైఖరి విడనాడకపోతే సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం, పెర్క్స్ పై ఐటి తిరిగి చెల్లింపు, మారు పేర్లు, 2024 -25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లాభాల ప్రకటన, 35 శాతం లాభాల వాటా చెల్లింపు తదితర డిమాండ్లను గుర్తింపు సంఘంగా తాము అడుగుతున్నప్పటికీ, యాజమాన్యం కమిటీలు వేసి, వాటిని కాలయాపన చేస్తుందని ఆరోపించారు. మెడికల్ బోర్డు నిర్వహించకుండా, గత నెల నిర్వహించిన మెడికల్ బోర్డులో మైనింగ్ స్టాఫ్ ఉద్యోగులకు సూటబుల్ ఇవ్వకుండా, కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సింగరేణి ఉద్యోగులకు సొంత ఇంటి కల, పెర్క్స్ ఐటి మాఫీ, మారుపేర్ల సమస్యలు పరిష్కరిస్తామని హామీలు ఇచ్చిందని, కానీ నిన్న జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కనీసం సింగరేణికి ఎంత లాభాలు వచ్చాయని తెలియకుండా, కార్మికులకు లాభాల వాట గురించి ఏమీ మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. బొగ్గు గనులు తెస్తామని చెబుతున్న ఆయన కార్మికులు ఇచ్చినటువంటి హామీల గురించి మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాజకీయ జోక్యంతో సింగరేణి సిఎండి గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ ని అభాసుపాలు చేయాలని చూస్తున్నారని విమర్శించారు. తాము కార్మిక సమస్యలను అడుగుతుంటే యాజమాన్యం ఇంకోటి మాట్లాడుతుందని, అందుకే స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించామని తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళనలు తప్పవని స్పష్టం చేశారు. కేకే 5 గని మేనేజర్ కార్మికులకు ఇబ్బందులు గురి చేస్తున్నాడని ఆరోపించారు. సమస్యలపై ధర్నా చేసిన, ఒక్కరోజు విధులకు హాజరు కాకపోయినా లెటర్లు ఇస్తూ వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. సపోర్ట్ మెన్ కార్మికులతో నానా చాకిరి చేస్తున్నారని, మ్యాన్ పవర్ రావడం లేదని మిగతా కార్మికులపై పనిబారం మోపుతున్నారని ఆరోపించారు. తక్షణమే మేనేజర్ తన విధానాలు మానుకోకపోతే ఆందోళనలో తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్, బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ విక్రమ్ సింగ్, ఏరియా నాయకులు సివి రమణ, పెద్దపల్లి బానయ్య, పిట్ కార్యదర్శులు సిహెచ్పి శర్మ, కే ఓదేలు, శ్రీనివాస్, యూనియన్ నాయకులు, పాల్గొన్నారు.

## సింగరేణి ఉపరితల గనుల్లో మహిళా ఆపరేటర్లు

**మహిళా జనరల్ అసిస్టెంట్లు, బదిలీ వర్కర్లకు అవకాశం**

**ఓపెన్ కాస్ట్ గనుల్లో ఆపరేటర్లుగా ఎంపిక కోసం దరఖాస్తుల ఆహ్వానం**

**మైనింగ్ లో మహిళాసాధికారత దిశగా చర్యలు**




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-
సింగరేణి సంస్థలో ప్రస్తుతం జనరల్ అసిస్టెంట్ గా లేదా బదిలీ వర్కర్లుగా పనిచేస్తున్న మహిళలకు సింగరేణి యాజమాన్యం ఓపెన్ కాస్ట్ గనుల్లో భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పని చేయడానికి ఎంపిక కోసం దరఖాస్తుల్ని ఆహ్వానిస్తోంది. మైనింగ్ రంగంలో మహిళల సాధికారత, సమాన అవకాశాలు, మానవ వనరుల సమర్థ వినియోగంలో భాగంగా సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ ఆలోచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ మేరకు శనివారం సింగరేణి యాజమాన్యం అన్ని గనులకు, డిపార్ట్మెంట్లకు ఉత్తర్వులు విడుదల చేసింది. ఓపెన్ కాస్ట్ గనుల్లో మహిళలకు భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పనిచేసే అవకాశం ఇవ్వడం సింగరేణి చరిత్రలో ఇదే తొలిసారి. ప్రస్తుతం సంస్థలో జనరల్ అసిస్టెంట్ లేదా బదిలీ వర్కర్ గా పనిచేస్తున్న 35 సంవత్సరాల లోపు వయస్సు ఉండి కనీసం ఏడవ తరగతి ఉత్తీర్ణులైన మహిళా అభ్యర్థులు ఈ ఆపరేటర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవచ్చునని యాజమాన్యం పేర్కొంది. దరఖాస్తు చేసుకునే మహిళలు శారీరక సామర్థ్యం కలిగి ఉండాలని కనీసం ద్విచక్ర లేదా నాలుగు చక్రాల వాహన డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ఆగస్టు 2024 కన్నా ముందు డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని యాజమాన్యం ఉత్తర్వుల్లో పేర్కొంది. అర్హతలు గల మహిళా ఉద్యోగులు ఇవ్వబడిన నమూనాలో దరఖాస్తులు పూర్తి చేసి, సంబంధిత గని మేనేజర్, శాఖాధిపతికి, ఏరియా జనరల్ మేనేజర్ కు అందజేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ తర్వాత జనరల్ మేనేజర్ సిపిపి నేతృత్వంలోని కమిటీ దరఖాస్తులను పరిశీలించి, కనీస అర్హతలు గల అభ్యర్థులను ఎంపిక చేస్తారు. కమిటీ ఎంపిక చేసిన అభ్యర్థులు సిరిసిల్లలో గల తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ సంస్థ హెవీ గూడ్స్ వెహికల్, హెవీ మోటార్ వెహికల్ విభాగంలో శిక్షణ పొందాల్సి ఉంటుంది. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం ఖాళీల లభ్యతను బట్టి నిర్వహించే ఎంపిక పరీక్షలో ఉత్తీర్ణులు అయిన వారిని ఈపీ ఆపరేటర్ ట్రైనీ కేటగిరి-5 డిసిగ్నేషన్ తో సంబంధిత ఏరియాలకు పంపించడం జరుగుతుంది. ఆసక్తి గల మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవలసిందిగా యాజమాన్యం కోరుతోంది.

## ఎస్సారెస్పీని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తులు..

**జడ్జీలతో భేటీ అయిన కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి
నిజామాబాద్ జిల్లా మెండోరా మండలం పోచంపాడ్ లో గల శ్రీరాంసాగర్ ప్రాజెక్టును రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి. సామ్ కోషి, జస్టిస్ సృజన శనివారం సందర్శించారు. పొరుగున ఉన్న నిర్మల్ జిల్లాలో పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఎస్సారెస్పీని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తులను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టును సందర్శించిన అనంతరం, హైకోర్టు జడ్జిలు కలెక్టర్ తో భేటీ అయ్యి ఎస్సారెస్పీ ప్రాజెక్టు గురించి, జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.

## సికింద్రాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు..

**ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కృష్ణా రావు..**




టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి
కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ చిత్తారమ్మ టెంపుల్ వద్ద సికింద్రాబాద్ లయన్స్ క్లబ్ వారు ఏర్పాటు చేసిన ఉచిత మెగా హెల్త్ క్యాంపుకు, ముఖ్య అతిథిగా మాధవరం కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్ని రకాల వైద్య సమస్యలకు పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎంతో మంది నిరుపేదలు క్యాన్సర్, గుండె, రక్త పరీక్షలు మొదలగు వంటి వైద్య పరీక్షల నిమిత్తం, ఈ శిబిరాన్ని వినియోగించుకోవడం ఇంత పెద్ద స్థాయిలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం పై లయన్స్ క్లబ్ సభ్యులను మాధవరం కృష్ణారావు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పగడాల శిరీష బాబురావు.. మాజీ కార్పొరేటర్ బాబురావు.. లయన్స్ క్లబ్ మెంబర్లు గంప నాగేశ్వర రావు, చంద్రశేఖర్ ,చంద్రమోహన్, రమేష్.. బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్, మూసపేట్ డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, నాయకులు జిల్లా గోపాల్, పంచశీల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నేడే దిల్కుష్‌నగర్‌లో బండి రమేష్ పాదయాత్ర

టైమ్స్ ఆఫ్ వార్త-కూకట్‌పల్లి



కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ ఆదివారం ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు బాలానగర్ డివిజన్‌లోని దిల్కుష్‌నగర్‌లో పాదయాత్ర చేపట్టనున్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరువ చేస్తూ, పార్టీ బలోపేతానికి ఈ పాదయాత్ర దోహదం చేస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఏబ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్‌రెడ్డి, బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధు గౌడ్ పాల్గొననున్నారు. కాంగ్రెస్ యువజన, మహిళ, విద్యార్థి, కార్మిక విభాగాల నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా హాజరు కావాలని పార్టీ నేతలు కోరారు.

## చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన రామకృష్ణ



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని
చింతకాని మండలం చిన్నమండవ గ్రామానికి చెందిన మోచర్ల చంటి, కాసిమాల సాయి చరణ్ అనారోగ్యంతో ఖమ్మంలోని వేర్వేరు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరిని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మరిదు రామకృష్ణ శనివారం పరామర్శించారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుండి తెలుసుకొని, అవసరమైనంత సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ నేత నిమ్మతోట ముత్తయ్య కూడా పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో బహుమతులు సాధించడం అభినందనీయం

**బహుమతుల ప్రధానోత్సవంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ
నిజామాబాద్ జిల్లాలో వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు జాతీయస్థాయి కవితా రచన, కథా రచన పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించడం అభినందనీయమని నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్ అన్నారు. శనివారం ఇందూరు జిల్లా బాలసాహిత్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన విజేతలైన విద్యార్థుల అభినందన సభలో డీఈవో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం నుంచి వురిమల్ల ఫౌండేషన్ వారు ఇటీవల నిర్వహించిన జాతీయస్థాయి కవితా, కథారచన పోటీల్లో నిజామాబాద్ జిల్లా నుంచి సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారనీ, వారిలో 13 మందికి బహుమతులు రావడం హర్షణీయమన్నారు. ఇలా తెలుగు భాషా సృజనలో విద్యార్థుల్ని ప్రోత్సహించిన ఉపాధ్యాయులను వారు అభినందించారు. ఈ సందర్భంగా బాల సాహిత్య వేదిక అధ్యక్షులు డాక్టర్ కాసర్ల మాట్లాడుతూ ఈ వేదిక ద్వారా రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీలకు విద్యార్థుల్ని పంపుతున్నామన్నారు. వివిధ పోటీల సమాచారాలను, పాఠశాలల విద్యార్థులకు ఉపాధ్యాయుల ద్వారా ఎప్పటికప్పుడు అందిస్తున్నామని, దీని ఫలితంగా గత సంవత్సరం కాలంలో మన జిల్లా విద్యార్థులు ఎన్నెన్నో రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి బహుమతులు గెలుచుకున్నారని అన్నారు. ఈ విద్యార్థులని ముందుండి నడిపిస్తున్న ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. ఖమ్మం జిల్లా నుంచి ఈ బహుమతులను విద్యార్థులకు అందించిన పూరిమల ఫౌండేషన్ సునందకు, ఇతర సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా డీఈఓ చేతుల మీదుగా ఈ బహుమతులను విజేతలైన విద్యార్థులకు అందజేశారు. జాతీయస్థాయి కథా రచన పోటీల విజేతలలో జే. రచన, ఎం. మాధురి (జెడ్ పి హెచ్ ఎస్ సిర్పూర్), కే. నిశిత (జడ్పీహెచ్ఎస్ వడ్డేపల్లి), నూనె శ్రీనిధి (జడ్పీహెచ్ఎస్ ఏర్గట్ల), ఎస్. రజియా (ఇంపీరియల్ హై స్కూల్ బోధన్), కవితా పోటీల విజేతలలో కే. అభిలాష్ (జడ్.పి.హెచ్.ఎస్ ఏర్గట్ల), ఎస్. అశ్విని (జడ్.పి.హెచ్.ఎస్ గుండారం), డి. ప్రియాంక (జడ్పీహెచ్ఎస్ నీల), యం. మేఘన (జడ్పీహెచ్ఎస్ సిర్పూర్ ), రశ్మిత (జడ్పీహెచ్ఎస్ బాచన్పల్లి), ఎస్. విజయలక్ష్మి (జెడ్పిహెచ్ఎస్ గుండారం), సుశాంత్ (జడ్పీహెచ్ఎస్ కులాస్పూర్), జె. రచన (జడ్.పి.హెచ్.ఎస్ సిర్పూర్), ఎల్. శృతిక (జడ్పీహెచ్ఎస్ నీల) ఉన్నారు. ఇందులో భాగంగా ఇందూరు జిల్లా బాలసాహిత్య వేదిక ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ను ఘనంగా సత్కరించారు. అదేవిధంగా విద్యార్థులకు మార్గదర్శనం చేస్తున్న ఉపాధ్యాయులను వేదిక ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇందూరు జిల్లా బాల సాహిత్య వేదిక ప్రధాన కార్యదర్శి డి. ప్రవీణ్ కుమార్ శర్మ, కోశాధికారి చింతల శ్రీనివాస్ గుప్త, గెజిటెడ్ ఉపాధ్యాయులు బి. అమర్నాథ్, ఉపాధ్యాయులు స్వర్ణ సమత, వసంత లక్ష్మణ్, కందకుర్తి ఆనంద్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మైనారిటీ గురుకులంలో ఘనంగా హిందీ భాషా దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
హిందీ భాష భారత దేశ జాతీయ సమైక్యతకు ప్రతీక అని మహబూబాబాద్ మైనార్టీ గురుకుల పాఠశాల అకాడమిక్ కోఆర్డినేటర్ నరేష్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోనీ మైనారిటీ గురుకుల పాఠశాల లో శనివారము రోజున అకాడమిక్ కోఆర్డినేటర్ నరేష్ అధ్యక్షతన హిందీ భాషా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. హిందీ ఉపాధ్యాయురాలు శ్రీమతి వేముల కల్పన మరియు ఆర్ట్ టీచర్ రామకృష్ణ ప్రోత్సాహంతో వివిధ తరగతుల విద్యార్థులు 30 చార్ట్ లను తయారు చేసి ప్రదర్శనను నిర్వహించినారు. అనంతరము జరిగినటువంటి సభలో హిందీ ఉపాధ్యాయురాలు శ్రీమతి వేముల కల్పన మాట్లాడుతూ భారత జాతీయ ఉద్యమంలో అఖిలభారతాన్ని జాగృతం చేసి భారత జాతిని ఏకతాటిపై నడిపేందుకు హిందీ భాష దోహదపడడంతో 1949 సెప్టెంబర్ 14న హిందీని భారత రాజ్యాంగ సభ అధికార భాషగా గుర్తించడంతో, ఆ జ్ఞాపకంతో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14వ తేదీని హిందీ భాషా దినోత్సవం గా జరుపుకోవడాము ఆనవాయితీగా మారినదని తెలిపినారు . భారత రాజ్యాంగం దేవనాగరి లిపిలో హిందీని యూనియన్ అధికార భాషగా స్వీకరించినదని అన్నారు . ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలను ఇచ్చినారు . విద్యార్థులు హిందీ ఉపాధ్యాయులను పుష్పగుచ్ఛము ఇచ్చి శాలువతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇమాముద్దీన్ మహ్మద్ , వికాస్ ,రామన్న, లక్ష్మణ్, సురేందర్, రవి, సాదత్ సిద్ధిఖ, మహేష్, వెంకన్న, మూర్తి,వార్డెన్ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
14-09-2025


# గెలుపు గుర్రాలకే టికెట్ ఇస్తాం

**బీజేపీ టికెట్ కోసం అన్ని పార్టీల నాయకులు ప్రయత్రిస్తున్నారు**

**నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అర్వింద్ ధర్మపురి**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ టికెట్ కోసం అన్ని పార్టీల నాయకులు ప్రయత్రిస్తున్నారని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అర్వింద్ ధర్మపురి అన్నారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి అధ్యకతన సేవా పక్షం జిల్లా కార్యాశాల ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇందూరు పార్లమెంట్ సభ్యుడు అర్వింద్ ధర్మపురి మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థలన్నీ బీజేపీ కైవసం చేసుకుంటాయని విశ్వాసం వ్యక్తం చేశారు. అన్ని పార్టీల నాయకులు బీజేపీ టికెట్ కోసం క్యూ కడుతున్నారని, గెలుపు గుర్రాలకే టికెట్ ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలువదని స్వయంగా ఫోన్స్ చేస్తున్నారని, కాంగ్రెస్ ను నమ్మే పరిస్థితి లేదు మాకు, బీజేపీ టికెట్ ఇవ్వండి అని మోర పెట్టుకుంటున్నారన్నారు. ఇందూరు అన్ని స్థానాల్లో బీజేపీ కైవసం చేసుకుంటుందని, కార్యకర్తలు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ప్రతి ఒక్కరికి సముచిత న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడి నాయకత్వంలో దేశం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. స్వచ్ఛ భారత్, డిజిటల్ ఇండియా, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు ప్రతి రంగంలో బీజేపీ ప్రభుత్వమే కృషి చేస్తోందన్నారు. తెలంగాణ లో కూడా అదే విధంగా బీజేపీ జెండా ఎగరబోతుందని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీ బలం, సేవ, సమర్పణ భావంతో ప్రతి ఇంటికి బీజేపీ సిద్ధాంతాలను తీసుకెళ్లాలి సేవా పక్షంలో భాగంగా ప్రతి బూత్ స్థాయిలో కార్యక్రమాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్ రెడ్డి, జిల్లా ప్రదాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ, న్యాలం రాజు, ఉపాధ్యక్షులు రాంచందర్, పాలేపు రాజు, నర్సారెడ్డి, జిల్లా, నగర, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.



## ఫోర్జరీ చేసిన చిన్న గూడూరు ఎస్సీ కాలనీ అంగన్వాడీ టీచర్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలి

**మాదిగ మహిళా సూపర్వైజర్‌పై వివక్ష చూపుతున్న టీచర్‌కు ఉద్యోగం ఎందుకు?**

**బర్పటి కృష్ణ మాదిగ - దళిత నాయకుడు**



**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరులో అంగన్వాడీ వ్యవహారాలు మరలా వివాదానికి దారితీశాయి. ఎస్సీ కాలనీ సెంటర్ అంగన్వాడీ టీచర్ 25 మంది సంతకాలు ఫోర్జరీకి పాల్పడటమే కాకుండా, మాదిగ మహిళా సూపర్వైజర్‌పై వివక్ష చూపుతున్న ఘటన తీవ్ర విమర్శలకు కారణమైంది. శనివారం చిన్న గూడూరులో మీడియా సమావేశం నిర్వహించిన దళిత సంఘ నాయకుడు బర్పటి కృష్ణ మాదిగ మండిపడుతూ ఫోర్జరీ చేసిన టీచర్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలి. దళిత అధికారులపై చిన్న చూపు అసహ్యం. అలాగే దళిత కాలనీలో పనిచేయని ఆమెకు ఉద్యోగం అవసరమా అని ఎద్దేవా చేశారు. దళిత సూపర్వైజర్‌పై వివక్ష చూపడం మేము ఎట్టి పరిస్థితుల్లోనూ సహించం. కలెక్టర్ స్పందించకపోతే చిన్న గూడూరు మండల కేంద్రంలో దళిత ఉద్యములు' నిర్వహించక తప్పదు అని బర్పటి కృష్ణ మాదిగ స్పష్టం చేశారు.

## హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు.

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**



ప్రభుత్వ షెడ్యూల్ కులాల బాలుర వసతిగృహం నాగులవంచలో తల్లిదండ్రుల సమావేశము మరియు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు .వసతి గృహ సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్నటువంటి వసతి సౌకర్యాలను ఉపయోగించుకొని మీ పిల్లల భవిష్యత్తు కొరకు తోడ్పడాలని, పిల్లలకు స్లిప్పర్లు, షూస్ ,నోట్ బుక్సు, దుస్తులు, బ్లాకెట్స్, కార్పెట్స్ అందించి నట్లు ఆయన తెలిపారు. గత సంవత్సరం పదో తరగతి పరీక్షల్లో నూటికి నూరు శాతం విజయం సాధించినట్లు ఆయన తల్లిదండ్రులకు వివరించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వేణుమాధవ్ హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణిస్తారని ఆయన వివరించారు . మంచి అలవాట్లు ,వ్యక్తిగత పరిశుభ్రత ,పరిసరాల పరిశుభ్రత గురించి విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు, వైద్యాధికారి డాక్టర్ వేణుమాధవ్ ,బి సుజాత ,విద్యార్థుల తల్లిదండ్రులు, హాస్టల్ సిబ్బంది వెంకటేశ్వర్లు, మహేందర్, కార్తీక్ ,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## మెయిన్ రోడ్డు గుంతల మయం... వాహనదారుల భయం

**తక్షణమే బాగు చేయాలి : బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనపర్తి జ్ఞాన సుందర్**

**టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)**

తుంగతుర్తి మండలం ప్రధాన రహదారి బస్టాండ్ ఆవరణ ముందు నుంచి కోర్టు ఆవరణ వరకు రోడ్డు పూర్తిగా గుంతల మయమై ప్రమాదకరంగా మారింది. వర్షాకాలంలో వర్షపు నీరు రోడ్డుపై నిల్వ ఉండడంతో ద్విచక్రవాహనదారులు ఎక్కడ గుంత ఉందో గుర్తించలేక తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనపర్తి జ్ఞానసుందర్ స్పందించారు. “వెంటనే రహదారిని మరమ్మతు చేయకపోతే వాహనదారుల ప్రాణాలు ప్రమాదంలో పడతాయి. ఇప్పటికే అనేక మంది కోర్టుకు వచ్చే కక్షదారులు ఈ గుంతల్లో పడిపోయి గాయపడ్డారు. కొందరు నడుము డిస్కులు దెబ్బతిని తీవ్ర నొప్పులతో ఇబ్బందులు పడుతున్నారు” అని ఆయన తెలిపారు. గత నెల 25న ముఖ్యమంత్రి, రహదారుల శాఖ మంత్రి, కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించామని, ఇంజనీరింగ్ ఇన్‌చీఫ్ వెంటనే ప్యాచ్‌వర్క్ పూర్తి చేయాలని ఆదేశించినప్పటికీ ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. “రోజు ఫోన్ చేస్తే రేపు మొదలుపెడతామని చెబుతున్నారు కానీ పనులు చేయడం లేదు” అని జ్ఞానసుందర్ మండి



పడ్డారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా తక్షణమే రహదారి మరమ్మతులు చేపట్టాలని మరోసారి ప్రభుత్వాన్ని, ఆర్అండ్‌బీ అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల పరిధిలోని పలు గ్రామాల కక్షదారులు, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.

# సమ్మెను పరిష్కరించి కాలేజీల బంద్‌ను నివారించాలి

**ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలి**

**జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ డిమాండ్**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

ఫీజు బకాయిల కోసం కాలేజీ యాజమాన్యాలు తలపెట్టిన సమ్మెను పరిష్కరించాలని, పెండింగులో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కోటగల్లి ఎన్.ఆర్. భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుంచి ప్రైవేటు, కార్పొరేట్ ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ, ఫార్మసీ కళాశాలకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతో తమ కళాశాలలు మూసివేస్తామని యాజమాన్యాలు ప్రకటించాయన్నారు. కాలేజీల బంద్ వల్ల విద్యార్థుల చదువుకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ప్రభుత్వం, ప్రైవేటు కాలేజీల మధ్య విద్యార్థులు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజుల బకాయిలతో విద్యార్థులు చదువులు



పూర్తిచేసినా ప్రైవేటు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. దీంతో పేద మధ్య తరగతి విద్యార్థులు పైచదువులు, ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారన్నారు. వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరిపి సమ్మెను నివారించాలన్నారు. పెండింగులో వున్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే అషూర్, అరుణ్, హర్షిత్, ఆదిత్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపల్లి రాములు విగ్రహం వద్ద నివాళులు



**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**

భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవంలో సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు జరిగే అందులో భాగంగా ప్రొద్దుటూరు గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకులు స్వాతంత్ర సమరయోధులు తాళ్లపల్లి రాములు విగ్రహం వద్ద సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు పూలు వేసి నివాళులు అర్పించారు.

## కార్పొరేట్ దోపిడీ కేంద్రాలుగా పట్టణాలు

బడా కంపెనీలు పట్టణాలను తమ దోపిడీకి కేంద్రాలుగా మార్చారని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. కార్పొరేట్, బహుళ జాతి కంపెనీలు ప్రతి నివాసాన్ని తమ దోపిడీకి అడ్డాలుగా మారుస్తున్నారు. వివిధ రూపాలలో ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారు. అదనపు లాభాల కోసం బడా సంస్థలు.. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాన్ని సాధనంగా మార్చుకున్నారు. సామాన్యులకు మాత్రం గృహ వసతినీ గగనంగా మార్చారు. గతంలో ప్రభుత్వ రంగంలో పట్టణాల్లో మౌలిక సదుపాయాలను ప్రభుత్వాలు కల్పించగా నేడున్న బిజెపి కేంద్రం నేడు వాటిని వ్యాపార సరుకులుగా మార్చింది. విజయవాడలోని మాకినేని బసవన్నయ్య విజ్ఞాన కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) ఆంధ్రప్రదేశ్ కమిటీ–ఆధ్వర్యంలో రెండ్రోజుల పాటు పట్టణ ప్రాంత రాష్ట్ర కార్యకర్తల సమావేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై .వెంకటేశ్వరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్ని బీవీ రాఘవులు ప్రారంభించగా, వి శ్రీనివాసరావు ముగించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు కూడా ప్రసంగించారు.

## దుర్గామాత అమ్మవారి గుడి ప్రతిష్టకు రూ.50 వేల విరాళం..

**ఆలయ కమిటీ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డికి చెక్కును అందజేసిన బండి**



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్‌పల్లి**

ఫతేనగర్ డివిజన్ పర్యటనలో భాగంగా దీన్ దయాల్ నగర్ కాలనీలో టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ దీన్ దయాల్ నగర్ లో గత కొన్ని నెలలుగా రోడ్డు, డ్రైనేజ్ పైపులు , వేయలేదని వాటి వల్ల బస్తీ ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని బండి రమేష్ దృష్టికి తీసుకురాగా వెంటనే సిబ్బంది జిహెచ్ఎంసి ఈఈ ఫోన్ చేసి మాట్లాడారు. రెండు మూడు రోజుల్లో రోడ్డు వేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది. అందులో భాగంగా గతంలో దీన్ దయాల్ నగర్ కాలనీ లో దుర్గామాత అమ్మవారి గుడి ప్రతిష్టకు బండి రమేష్ రావడం జరిగింది. రూ.50 వేల అమ్మవారి గుడికి ఇస్తానని మాట ఇచ్చారు. బస్తీకి వచ్చిన సందర్భంగా బస్తి, ఆలయ కమిటీ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డికి రూ50,000/- చెక్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి , ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్ , సాయిల్ యాదవ్, కార్యదర్శి హరి ప్రసాద్ నాయుడు, కమిటీ సభ్యులు శ్రీనివాస్ యాదవ్ దుర్గయ్య ,అశోక్ కుమార్ , నాగరాజ్ నరసింహ యాదవ్ , మాన య్య, రాములు, మీనా, కుర్మయ్య, జగదీష్ , ఆయాజ్, హమీద్, స్వామి, తదితరులున్నారు.

## ఘనంగా ఆర్.కృష్ణయ్య జన్మదిన వేడుకలు..

**శుభాకాంక్షలు తెలియజేసిన జీ బ్రహ్మేంద్ర, జర్నలిస్టు తెల్ల హరికృష్ణ..**



**టైమ్స్ ఆఫ్ వార్త -కూకట్ పల్లి**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య జన్మదిన సందర్భంగా విద్యానగర్ బీసీ భవన్ లోని వారి కార్యాలయంలో మర్యాదలకు కలిసి శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ బీసీ విద్యుత్ ఉద్యోగాల సంస్థ కార్యనిర్వక అధ్యక్షులు జీ బ్రహ్మేంద్ర రావు, తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా బీసీల కోసం ఎన్నో పోరాటాలు చేస్తూ, విద్యార్థులకు సంక్షేమ హాస్టల్లు, విద్యార్థులకు హాస్టల్లో సీట్లు, గురుకుల పాఠశాలలు ఏర్పాటుకు కృషి చేస్తూ, బిసి సంక్షేమం కోసం ఎన్నో విధాలుగా ఉద్యమాలు చేస్తూ ప్రజలకు చేరువై నిస్వార్థంతో బీసీలకు ఆత్మగౌరవం కల్పించిన నాయకుడు, ఉద్యమ నేత అలుపెరగని పోరాటం చేస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నటువంటి గొప్ప వ్యక్తి అని కొనియాడారు..

## హిందూ సమాజానికి ఆధారం కుటుంబ వ్యవస్థ మాత్రమే

**ఆర్ఎస్ఎస్ ఇందూరు విభాగ్ ప్రచారక్ నర్రా వెంకట శివకుమార్**



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

హిందూ సమాజానికి మూలమైన ఆధారం కుటుంబ వ్యవస్థ మాత్రమేనని, అందుకే ఆదర్శ హిందూ కుటుంబంగా మన కుటుంబాలను తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్ఎస్ఎస్ ఇందూరు విభాగ్ ప్రచారక్ నర్రా వెంకట శివకుమార్ వ్యాఖ్యానించారు. ఇస్కాన్ కంటేశ్వర్ కేంద్రం ఆధ్వర్యంలో చిన్నాపూర్ లో గల అర్బన్ పార్కులో నిర్వహించిన ఇస్కాన్ కుటుంబ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి జ్ఞాన భిక్ష పెట్టిన దేశం భారతదేశం అని, మానవ సంబంధాల విలువను ప్రపంచానికి చాటిచెప్పిన సంస్కృతి మన హిందూ సంస్కృతి అని, అటువంటి సంస్కృతిని భారతీయులు మరిచిపోయి విదేశీ విష సంస్కృతి మోజులో కొట్టుమిట్టాడుతున్న సమయంలో ఇస్కాన్ తనదైన శైలిలో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు హిందూ సంస్కృతి మాధుర్యాన్ని తెలియజేస్తున్నదని, భజన కీర్తన కథ కథనం వంటి అనేక కార్యక్రమాల ద్వారా ఇస్కాన్ కొన్ని కోట్ల హిందూ కుటుంబాలలో సంస్కారాలను నింపిందని గుర్తు చేశారు. భోగవాదంతో నిండిపోయిన విదేశాలలో సైతం ఇస్కాన్ నిర్వహిస్తున్న కార్యక్రమాల వల్ల కోట్లాదిమంది హిందూ ధర్మాన్ని స్వీకరిస్తున్నారని ఇది గర్వించదగ్గ విషయమని శివకుమార్ తెలిపారు. ఆర్ఎస్ఎస్ ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తవుతున్న శుభ సందర్భంగా ఈ విజయదశమి నాటి నుంచి మొదలుపెట్టి 2026 విజయదశమి వరకు వస్తి ఆధారంగా హిందూ సమాజాన్ని జాగ్రత్తలు చేసే వివిధ కార్యక్రమాలను రూపొందించినట్టు తెలిపారు. సంవత్సర కాలం పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో అన్ని వయసుల వారు కుటుంబ సమేతంగా పాల్గొని హిందూ సమాజం జాగృతి శక్తిని ప్రపంచానికి చాటి చెప్పాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. మన ధర్మాన్ని మనం తెలుసుకోనంత కాలము మనం చీకట్లోనే ఉండిపోతామని ఆయన హెచ్చరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి ఇస్కాన్ భక్తులు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ కంటేశ్వర అధ్యక్షుడు రామానంద రాయ్ ప్రభు దాస్, బిజెపి నాయకులు మాదాస స్వామి యాదవ్, రమణ గోపేస్ ప్రభు, నీతాయచంద్ ప్రభు, బలరాం ప్రభు, ప్రాణప్రియ ప్రభు, సర్వనాథ ప్రభు, రాధా రాజా గోపిక ప్రభు, సునీల్ ప్రభు జి, గంగారం ప్రభుజి, రోహిత్ ప్రభు జి, సుగోపి మాలతీ దేవి, సత్య వ్రత దేవి, సనాతని గోపేశ్వరి, మా సుంధరీ దేవి తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
14-09-2025


# మహిళలకు అండగా షీ టీమ్స్

## మహిళ రక్షణే ప్రధాన లక్ష్యం
## మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- బాధిత మహిళలకు పోలీస్ ఎల్లప్పుడూ మీకు అండగా అందుబాటులో ఉంటుందని భరోసా కల్పించాలని డిసిపి ఎగ్గడి భాస్కర్ సూచించారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని డీసీపీ కార్యాలయంలో శనివారం షీ టీమ్, మహిళా పోలీస్ స్టేషన్, భరోసా కేంద్రం సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించి, పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈసందర్భంగా డిసిపి భాస్కర్ మాట్లాడుతూ, జిల్లాలో షీ టీమ్స్, ప్రధానంగా ఇదివరకే గుర్తించిన హాట్ స్పాట్స్ లను ప్రతీరోజు సందర్శించాలని సూచించారు. ఈవ్ టీజర్ లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకునేలా ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్ల వద్ద మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మహిళా యువతులు ఉండే హాస్టల్స్, ఉమెన్ వర్కింగ్ హాస్టల్స్ లను సందర్శించి, అక్కడ తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా, సెక్యూరిటీ గార్డ్, ఒక మహిళ ఇంచార్జ్ తప్పనిసరిగా ఉండేలా చూడాలని, అదేవిధంగా అక్కడ పనిచేసే వారి పూర్తి వివరాలు తెలుసుకోవాలని తెలిపారు. భరోస కేంద్రాలలో బాధిత మహిళ లేదా బాలికకు వైద్యం, కౌన్సిలింగ్, అన్ని రకాల సేవలు అందించడంతో పాటు వారికి అండగా పోలీసులు ఉన్నారని మనోధైర్యాన్ని కల్పించాలని సూచించారు. భరోసా కేంద్రాలలో లీగల్ అడ్వైజర్, కౌన్సిలర్, మెడికల్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. లైంగిక వేధింపులకు గురైన మహిళలు లేదా బాలికలకు సంబందించిన కేసు పోలీస్ స్టేషన్లో నమోదు కాబడిన సమయం నుండి బాధితులకు సపోర్టుగా వారి మానసిక పరిస్థితి, వారి విద్యా పరిస్థితుల గురించి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ వారికి భరోసా కల్పిస్తూ ఉండాలని తెలిపారు. పిల్లల పోర్న్ వీడియోలు, అత్యాచారం, సామూహిక అత్యాచారం వీడియోలు అప్‌లోడ్ చేయడం, షేర్ చేయడం, డౌన్‌లోడ్ చేయకూడదని, దీనిని ఐటీ యాక్ట్ లోని సెక్షన్ 67బీ కింద నేరంగా పరిగణిస్తారని, పిల్లలపై జరిగే అత్యాచారాలకు సంబంధించి వీడియోలు ప్రదర్శించడం లేదా సర్క్యులేట్ చేయడం నేరమని ఈ సెక్షన్ చెబుతోందని వివరించారు. పోక్సో చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం పిల్లలకు సంబంధించి అశ్లీల వీడియోలను స్టోర్ చేయడం లేదా కలిగి ఉండటం నేరమని తెలిపారు. ఈ చట్టాల ప్రకారం నేరం రుజువైతే జైలు శిక్ష లేదా జరిమానా లేదా జైలు శిక్ష, జరిమానా కలిపి విధించే అవకాశం ఉందన్నారు. చిన్నారులకు సంబంధించి పోర్న్, రేప్, సామూహిక అత్యాచారాల వీడియోలు ఇంటర్నెట్‌లో అప్‌లోడ్ చేయడం, డౌన్‌లోడ్ చేయడం, గూగుల్ డ్రైవ్‌లో స్టోర్ చేస్తే, వెంటనే మెయిల్ ఐడీ, ఐపీ అడ్రస్ గుర్తించేలా నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్ ప్లాయిటెడ్ చిల్డ్రన్(ఎన్‌సీమెక్) వద్ద వ్యవస్థ ఉందని, ఇది డార్క్, డీప్ వెబ్ తోపాటు సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్‌పై సైబర్ పెట్రోలింగ్ చేస్తుంటుందన్నారు. మహిళలు, విద్యార్థినిలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి బెదిరింపులకు భయపడవద్దని, సమాజంలో మహిళలు మరియు బాలికలు తెలిసిన వారితోనే ఎక్కువ వేధింపులకు గురవుతున్నారని, అలాంటప్పుడు జాగ్రత్త పడాలి తప్ప అధైర్య పడవద్దు అని, వేధింపులకు పాల్పడిన వారి వివరాలతో షీ టీం ని సంప్రదించి, ఫిర్యాదు చేస్తే వారి ఆట కట్టించి, సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఫిర్యాది వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సూచించారు. మహిళలు వేదింపులకు గురి అయినప్పుడు వెంటనే షీ టీమ్స్ ని, రామగుండం షీ టీం వాట్సాప్ నెంబర్ 6303923700 ను లేదా మంచిర్యాల షీ టీం 8712659385 నెంబర్ కు లేదా 100 నెంబర్ కు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, మంచిర్యాల జోన్ షీ టీం ఇంచార్జ్ మహిళా ఎస్ఐ ఉషారాణి , హైమ, భరోసా కేంద్రం సిబ్బంది, షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ తో సమావేశమైన ఏరియా జిఎం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:- ఏరియా నూతన జిఎం గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎన్ రాధాకృష్ణ శనివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని మంత్రి నివాసంలో రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా జిఎం మంత్రి వివేక్ ను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్చం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిఎం రాష్ట్ర మంత్రి వివేక్ తో సమావేశమై, ఏరియా స్థితిగతులను మంత్రికి వివరించారు.

## శ్రీవారి ఆలయంలో ఎమ్మెల్యే పోచారం ప్రత్యేక పూజలు



టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం తిమ్మాపూర్ శివారులో ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం లితెలంగాణ తిరుమల దేవస్థానంలిలో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీవారిని దర్శించుకున్న పోచారం ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదం స్వీకరించారు. ఆలయ అర్చకులు నందకిషోర్ తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే సమావేశమై అభివృద్ధి పనులను సమీక్షించారు. కొండపై నుంచి కిందికి వచ్చే ఎడమ వైపు రహదారి వర్షాల కారణంగా కోతకు గురై ప్రమాదకరంగా మారిందని గుర్తించి, వెంటనే రక్షణ కవచం నిర్మించాలంటూ అధికారులను ఆదేశించారు. అలాగే చెరువు ఒడ్డున నిర్మాణంలో ఉన్న హోటల్ భవన పనులు, గ్రంథాలయ భవన పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శంభు రెడ్డి, కమిటీ సభ్యులు నరసరాజు, సత్యనారాయణ, సాయిబాబు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## టిటిడిని దర్శించుకున్న పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కుర్ మండలం తిమ్మాపూర్ గ్రామ శివారులోని తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, పోచారం శంభురెడ్డి గారు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారంభాస్కరెడ్డి.బోధన్ పట్టణం ఆచన్ పల్లి వాస్తవ్యులు కామేపల్లి ప్రశాంత్, ప్రవళిక లు తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానానికి రూ.1,11,111ల విరాళం ఆలయ ధర్మకర్త పోచారం శ్రీనివాసరెడ్డి కి అందచేసారు.ఈ కార్యక్రమంలో బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల, ఆలయ కమిటీ సభ్యులు,స్థానికనాయకులు,బీర్కూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు,భక్తులు,పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కార్‌ను శనివారం మర్యాద పూర్వకంగాకలిశారు. ఈసందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి, రైతు సమస్యలు, పలు స్థానికఅంశాలపై చర్చించినట్లుతెలిపారు. తమనియోజకవర్గసమస్యలపరిష్కారకోసం కృషి చేయాలనినాయకులు కోరారు. ఇటీవల వరదల కారణంగ నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలనికోరారు. ఈకార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, మంత్రి గణేష్, కొత్తకొండ భాస్కర్, అంబర్ సింగ్, నందు పటేల్, తదితరులు, పాల్గొన్నారు.

## రియల్ వ్యాపారి దారుణహత్య

మేడ్చెల్: మేడ్చల్ జిల్లా కాప్రాలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో దారుణం చోటు- చేసుకుంది. నడిరోడ్డు మీద అందరూ చూస్తుండగానే రియల్ ఎస్టేట్ వ్యాపారి శ్రీకాంత్‌రెడ్డిని ఓ దుండగుడు హత్య చేశాడు. అడ్డువచ్చిన వ్యక్తిని కత్తితో బెదిరించి.. అక్కడి నుంచి పారిపోయాడు. సమాచారం అందుకున్న కుషాయిగూడ పోలీసులు.. ఘటనా స్థలిని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- తెలిపారు. శ్రీకాంత్ వ్యాపార భాగస్వామే చంపి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

## బాన్సువాడలో హిందీ దివాస్ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తాడ్కోల్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో హిందీ దివాస్ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించి విజేతలకు ప్రిన్సిపాల్ లక్ష్మీబాయి, సామాజిక కార్యకర్త అయ్యాల సంతోష్ బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేశంలో ఎక్కువ మంది మాట్లాడే భాష హిందీ కాబట్టి దీనిని జాతీయ భాషగా గుర్తించారని తెలిపారు. హిందీ నేర్చుకుంటే దేశంలోని ఏ ప్రాంతానికైనా వెళ్లినప్పుడు భావప్రకటన సులభమవుతుందని చెప్పారు. జాతీయస్థాయి పోటీ పరీక్షల విషయంలోనూ ఇది ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మంజుల, అధ్యాపకులు శ్రీవాణి, గౌసియా, ఆస్మా తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం :

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మోగుదాల యాదగిరి గౌడ్ ఇటీవల మృతి చెందిన సంగతి తెలిసి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించిన కృష్ణారెడ్డి, కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అంతేకాక పిల్లల చదువులకు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

## నిజామాబాద్‌లో అభినందన సభకు తరలిన అంబేద్కర్ సంఘం నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం అంబేద్కర్ విగ్రహం నుంచి శనివారం నాడు నిజామాబాద్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత బంగారుసాయిలు కి నిజామాబాద్ న్యూ అంబేద్కర్ భవన్లో నిర్వహించే సన్మాన అభినందన సభకు భారీగా ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య ఆధ్వర్యంలో బయలుదేరిన అంబేద్కర్సంఘంనాయకులు. ఈకార్యక్రమంలోబీసీసంఘంనాయకులు శంకర్యాదవ్అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గైని రవి,బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘ ఉపాధ్యక్షులు మన్నే చిన్న సాయిలు, ఘన్పూర్ గంగాధర్,బాన్సువాడ ఏఎంసీ డైరెక్టర్ పోచారంమోహన్, బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం నాయకులు రెడ్డి శ్రీనివాస్, పరిమళ సాయిలు, అంకోల్ సాయిరాం,బంగారు హరి ప్రసాద్, వాగ్మారే మారుతి,బేగరి శంకర్, శేట్లూరు పెద్ద సాయిలు, బాలరాజ్, పిట్లం సునీల్, రవి, బాలయ్య,తదితరులు,పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మానవ కర్తవ్య దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జె సి ఐ వారోత్సవాల్లో భాగంగా 4వ రోజు విఎన్ఆర్ పబ్లిక్ స్కూల్‌లో అంతర్జాతీయ మానవ కర్తవ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పోస్టర్ ఆవిష్కరించారు. అంతర్జాతీయ మానవ కర్తవ్య దినోత్సవం సందర్భంగా విఎన్ఆర్ పబ్లిక్ స్కూల్ లో ప్రత్యేక పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సమాజంపై మానవ కర్తవ్యాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ అర్థవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పూర్వ అధ్యక్షుడు చంద్రశేఖర్, యాదేష్ ప్రధాన అతిథులుగా హాజరై పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ హక్కులతో పాటు మానవ కర్తవ్యాలను గుర్తించి ఆచరించడం వ్యక్తి, సమాజం, దేశ ప్రగతికి అత్యంత అవసరమని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, అతిథులు ఈ కార్యక్రమాన్ని అభినందించి, కర్తవ్యనిబద్ధత, శ్రద్ధ, బాధ్యతా భావంతో జీవించాలని తెలియచేశారు.

## బిచ్కుందలో కాంగ్రెస్ నుండి బిజెపిలోకి భారీ చేరికలు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధి బిచ్కుంద మండలంలోని రాజాపూర్ గ్రామంలో ఇద్దరు కాంగ్రెస్ వార్డు మెంబర్లు గొట్టం సంజవ్, మేత్రి శోభా గంగాధర్, చాకలి రాములు, గొట్టం గంగారం, విట్టల్, హనుమాన్లు, మేత్రి రామవ్వ, నేరేడు దామోదర్, సాకలి హనుమాన్లు, బాలకిష్టయ్య, లక్ష్మి, తదితరులు 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బిజెపిలో చేరడం జరిగింది. బిజెపి తీర్థం పుచ్చుకోవడం జరిగింది. వారిని శనివారం నాడు జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బీబి పటేల్ బిజెపి పార్టీలో కండువా కప్పి చేర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణాతార , బిజెపి బిచ్కుంద మండల పార్టీ అధ్యక్షులు శెట్పలి విష్ణు, రాజాపూర్ బూత్ అధ్యక్షులు చంద్రపాల్, జనరల్ సెక్రెటరీ జాదవ్ పండరి, ముత్యం పిరాజీ, మాజీ మండలాధ్యక్షులు కిష్టారెడ్డి, మల్లికార్జున్ దేశాయ్,తదితరులు, పాల్గొన్నారు.

## కమిషన్లతో చిల్లర రాజకీయాలు చేస్తున్న భట్టి విక్రమార్క

### మాజీ జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ లింగాల కమల్‌రాజు

టైమ్స్ ఆఫ్ వార్త- చింతకాని

మధిర నియోజకవర్గంలో కాంగ్రెస్ నేత భట్టి విక్రమార్క అధికార మదంతో, ఓటమి భయంతో చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మాజీ జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ లింగాల కమల్‌రాజు విమర్శించారు. చింతకాని మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన మండల నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బ్రోకర్ల ద్వారా కమిషన్లతో వచ్చే డబ్బులతో బిఆర్ఎస్ నేతలకు ప్రలోభాలు చూపిస్తున్నారని ఆరోపించారు. భట్టి విక్రమార్కలాంటి వారు బిఆర్ఎస్ పార్టీని కదిలించడం సాధ్యం కాదని, చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. కొంతమంది అధికారులు, పోలీసుల ద్వారా బిఆర్ఎస్ కార్యకర్తలకు ఫోన్ చేసి కాంగ్రెస్‌లో చేరమని బెదిరిస్తున్నారని, తన వద్ద ఆధారాలు ఉన్నాయని కమల్‌రాజు స్పష్టం చేశారు. సోషల్ మీడియా కార్యకర్తలను బెదిరిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. "రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే. మిత్తితో సహా తిరిగి చెల్లిస్తాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మండలంలోని గ్రామాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
14-09-2025


## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో హరితహారం..

### ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు ఎంసెట్లో ఉచితంగా చదువుకునే అవకాశం.. ప్రిన్సిపాల్ సదానందం




టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో హరితహారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాబాద్ లో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు కళాశాల ప్రథమ సంవత్సరములో 301, ద్వితీయ సంవత్సరంలో 256, మొత్తం 557 అడ్మిషన్లు చేసిన సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపల్ అధ్యాపక అధ్యాపకేతర బృందం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలలో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో సకల సౌకర్యాలు, నిష్ణాతులైన అధ్యాపక బృందం పనిచేస్తున్నారని, కమిషనర్ అనేక సంస్కరణలు చేస్తున్నారని అన్ని కళాశాలలకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారని, ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ ద్వారా విద్యార్థులకు డిజిటల్ తరగతులను నిర్వహిస్తున్నామని, ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులకు ఎంసెట్లో ఉచితంగా చదువుకునే అవకాశాన్ని ప్రభుత్వం కనిపిస్తున్నదని, ప్రజా భాగస్వామ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరడానికి విద్యార్థులు మక్కువ చూపుతున్నారని ఆయన అన్నారు. కళాశాలలో 557 అడ్మిషన్లు అయిన సందర్భంగా ఇంటర్మీడియట్ విద్యాధికారి మదర్ గౌడ్ ప్రిన్సిపల్, అధ్యాపక బృందాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సాదిక్ అలీ, పర్వీన్ బేగం, చొప్పరి శ్రీనివాస్, రవికిరణ్, రియాజ్, సురేందర్, కిరణ్ కుమార్, శ్రీను, నవీన్ కుమార్, స్వాతి, సరిత, స్వరూప, సృజన, స్వాతిరాణి, భాగ్యలక్ష్మి, లక్ష్మి ,రవి, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు..

## పదోన్నతి పొందిన ఉద్యోగులకు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




పదోన్నతి పొందిన వీరశైవ ఉద్యోగ ఉపాధ్యాయులను సన్మానించారు. బోధన్ పట్టణంలోని పిఆర్టియూ భవన్ లో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ఎంబెల్లి శంకర్ మాట్లాడుతూ...పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సంఘ సభ్యులు ఐక్య మత్యం గా ఉండటం ద్వారా ప్రతి పనిని సాధించ వచ్చాన్నారు. సంఘ సభ్యులు సంఘటితంగా ఉండి భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్నె శంకర్ ,అజయ్ ,సుధీర్ ,ప్రకాష్, వీరేష్ బాబు ,బస్వంత్ ,సాయి ,తేజ ,సుభాష్ ,శివరతన్, రమేష్ ,నితిన్, సన్మాన గ్రహీతలు భూమయ్యప్ప,పుష్ప , శంకర్, వీరేందర్ , శోభ లు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి: ఏబీవీపీ

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం సెలవు రోజులలో పాఠశాలలు నడుపుతున్న ప్రైవేట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి పరిషత్ డిమాండ్ చేసింది. రెండోవ శనివారం బోధన్ పట్టణం లోని ప్రైవేట్ విద్యాసంస్థలు క్లాస్ లు నిర్వహించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. సెలవు రోజులలో పట్టణం లోని వంశీ హై స్కూల్,లయోల హై స్కూల్ పాఠశాలలో నడుపుతున్న తరగతులు బహిష్కరించి బంద్ చేయించారు. ఈ సందర్భంగా గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రెసిడెంట్ అంకిత్,జాయింట్ సెక్రెటరీ అభినయ్ మాట్లాడుతూ..ప్రభుత్వ సెలవు దినంలో పాఠశాలలను నడుపుతూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా సెలవు దినాలలో నడిపిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై ఎంఈఓ ,డిఈఓ తక్షణమే స్పందించి వాటిపైన కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## విద్యార్థుల ఫీల్డ్ విజిట్‌లో భాగంగా వృద్ధాశ్రమానికి భోజన వితరణ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



మొసరా మండలం చింతకుంట గ్రామంలోని అనాథ వృద్ధాశ్రమంలో శనివారం సానుభూతి పూర్వక దృశ్యాలు చోటుచేసుకున్నాయి. బాన్సువాడ బీఎస్సీ నర్సింగ్ మెడికల్ కాలేజ్ విద్యార్థులు వృద్ధులకు భోజనంతో పాటు పండ్లు పంపిణీ చేశారు. ప్రిన్సిపల్ భూలక్ష్మి మాట్లాడుతూ సెకండియర్ విద్యార్థుల ఫీల్డ్ విజిట్ కార్యక్రమంలో భాగంగానే వృద్ధాశ్రమానికి వచ్చి, వృద్ధుల ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకుడు చింతకుంట మోహన్ (కానిస్టేబుల్)ను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతు రంగ సాయుధ పోరాటం జిల్లా సదస్సును జయప్రదం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




తెలంగాణ రైతు రంగ సాయుధ పోరాటం పై జరగనున్న జిల్లా సదస్సును జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కార్యాలయంలో తెలంగాణ రైతంగ పోరాటం వాస్తవాలు, వక్రీకరణలు అనే అంశం పైన సిపిఎం రాష్ట్ర కమిటీ వేసిన బుక్లెట్ ను జిల్లా పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. బుక్లెట్ విడుదల అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి బాబు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో భూస్వాములు, జాకీర్దారులు, దొరలు పేదలతో వెట్టి చాకిరి చేయించుకోవడంతో పాటు వారి పైన దాడులు దౌర్జన్యాలు చేస్తూ నిజాం నవాబుకు కపం కట్టటానికి బలవంతంగా పన్నులు వసూలు చేయటన్ని నిరసిస్తూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పెద్ద ఎత్తున పేదలు కష్టజీవులు కలిసి కమ్యూనిస్టుల నాయకత్వంలో ఏర్పడిన ఆంధ్ర మహాసభ సంఘంలో సభ్యులుగా చేరి భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా నిజాం నవాబు నిరంకుశత్వాన్ని ఖండిస్తూ నువ్వు ఎదిరించి 4000 మంది ప్రాణాలు పోగొట్టుకున్న వెనకడుగు వేయకుండా మూడువేల గ్రామాలలో గ్రామ స్వరాజ్యాలను ఏర్పాటు చేసి పది లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉందన్నారు. ఈ పోరాటాన్ని వక్రీకరిస్తూ చరిత్రను కించపరుస్తూ ఇది ఒక మత రాజుకు వ్యతిరేకంగా మరో మతం వారు పోరాడినట్టుగా బిజెపి శ్రేణులు ప్రచారం చేస్తున్నాయని, అందుకు అనుగుణంగా రజాకారుల సినిమాను ప్రదర్శిస్తూ చరిత్రను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. వాస్తవ విషయాలను ప్రజలకు వివరించటం కొరకు జిల్లా కేంద్రంలో ఈనెల 14న ఆదివారం రోజు సదస్సు నిర్వహించటం జరుగుతుందని, ఈ సదస్సుకు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి అబ్బాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రసాద్ తదితరులు హాజరవుతున్నారన్నారు. జెపి చేసే దుష్ప్రచారానికి తిప్పి కొట్టడానికి పార్టీల శ్రేయోభిలాషులు, లౌకిక ప్రజాతంత్ర వాదులు పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూర్జహాన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెండో శనివారం స్కూళ్లు కొనసాగించడం విడ్డూరం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




జిల్లాలోని ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోకుండా రెండో శనివారం కూడా తరగతులు నిర్వహించడం తీవ్ర విమర్శలకు గురవుతోంది. పి.డి.ఎస్.యు(ఎస్) జిల్లా అధ్యక్షులు ఎన్. బాల్‌రాజ్ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం రెండో శనివారాన్ని సెలవు దినంగా ప్రకటించినా, బాన్సువాడ డివిజన్‌తో పాటు పలు మండల కేంద్రాల్లోని ప్రైవేట్ విద్యాసంస్థలు తమ స్కూళ్లను కొనసాగించడం దురుద్దేశపూర్వకమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది అడ్మిషన్ల కోసం కుట్రపూర్వకంగా విద్యార్థులను వత్తిడి చేయడమే ప్రైవేట్ యాజమాన్యాల ఉద్దేశమని ఆయన ఆరోపించారు. ఈ విధమైన ఒంటెద్దు ధోరణిని అరికట్టేందుకు విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే తీవ్ర ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.

## అవయవాలు దానం చేసిన రాజేష్ కుటుంబాన్ని అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ / డిచ్పల్లి

డిచ్పల్లి మండలం ధర్మారం గ్రామానికి చెందిన బుర్ర రాజేష్ గౌడ్ మరణించిన అనంతరం అవయవాలు మరొకరికి దానం వారి కుటుంబాన్ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అభినందించారు. ముందుగా రాజేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఒక మనిషి చనిపోయిన తర్వాత అవయవాలు దానం చేయడానికి వారి కుటుంబం ముందుకు రావడం ఎంతో కష్టంగా ఉన్న ఈ రోజుల్లో రాజేష్ భార్య, తల్లిదండ్రులు మరొక ప్రాణాలను కాపాడాలని అవయవాలు దానం చేయడానికి అంగీకరించినందుకు అభినందనీయమన్నారు. శనివారం బుర్ర రాజేష్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సంస్కరణ సభలో మాట్లాడుతూ ఈ రోజుల్లో చాలామంది బ్రెయిన్ డెడ్ వల్ల చనిపోతున్నారని, వారి కుటుంబ సభ్యులు అవయవాలు దానం చేయడానికి అంగీకరిస్తే, అతని వల్ల మరొక ప్రాణాన్ని కాపాడిన వారు అవుతారని అన్నారు. కండ్లు, కాలేయం, కిడ్నీలు, గుండె వంటి అవయవాలను దానం చేసి ఇతరులను కాపాడమే అన్నారు. ఎన్నో సంస్థలు అవయవ దానాలపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్, సీనియర్ నాయకులు వాసు బాబు, ధర్మ గౌడ్, శ్యామ్ సన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సోషల్ మీడియా గురించి జాగ్రత్తలు అవసరం..




### పోలీస్ శాఖ షీటీమ్ సబ్ ఇన్‌స్పెక్టర్ స్రవంతి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్ :

మాక్లూర్ మండల అమ్రాద్ గ్రామంలో ఉమెన్స్ కాలేజీ, నిజామాబాద్ కంఠేశ్వర్ వారు నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) సీతాకాల శిబిరంలో ఆరో రోజు కార్యక్రమాలు శుక్రవారం జరిగాయి. గ్రామంలో హరితహారంలో భాగంగా రోడ్ల వెంబడి పెరిగిన పిచ్చి మొక్కలు, కాలీ ప్రదేశాల్లో మొలిచిన కలుపు మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ శాఖ షీటీమ్ సబ్ ఇన్‌స్పెక్టర్ స్రవంతి, యువతులతో మాట్లాడుతూ సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అతిగా ఉపయోగించడం వల్ల కలిగే నష్టాలను వివరించి, తాము ఎలా రక్షించుకోవాలో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లేడీ కానిస్టేబుల్ హరిత, ఎన్ఎస్ఎస్ యూనిట్-1, 2 ప్రోగ్రామ్ అధికారులు కె.మాధవి, ఆర్.మమత, విద్యార్థినులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి భీమా చెక్కు అందచేత

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం మిర్జాపూర్ గ్రామంలో ఇండియన్ పోస్ట్ ఆఫీస్ లో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ తీసుకొని మరణించిన హనుమాన్లు కుటుంబానికి 5 లక్షల 26 వేల రూపాయల చెక్కును శనివారం నాడు అందజేశారు. పోస్ట్ ఆఫీస్ ఇన్స్పెక్టర్, బోధన్ సబ్ డివిజన్ అధికారి జాదవ్ ప్రకాష్ గ్రామస్తుల సమక్షంలో ఆయన సతీమణి జయశ్రీకి అందజేశారు. ప్రతి ఒక్కరు తక్కువ ప్రీమియంతో ప్రమాద బీమా లనుచేసుకోవాలని గ్రామస్తులను జా దావ్ ప్రకాష్ కోరారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది, బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రజా పాలన కాదు- ఫార్మసీ పాలన సాగిస్తున్న కాంగ్రెస్

### బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు ఆడెపు సురేష్‌కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం :



ప్రజా ప్రయోజనాల పేరుతో అమలు చేస్తున్న ఆర్ఆర్ఆర్ ప్రాజెక్ట్ పూర్తిగా అక్రమమని, రైతు వ్యతిరేకమని బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు ఆడెపు సురేష్‌కుమార్ ఆరోపించారు. శనివారం మండలంలో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్మసీ కంపెనీలకు మాత్రమే అనుకూలంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. రైతుల చెమటతో సాగు చేసిన పంటభూములు, ఇళ్లు, చెరువులు, వాగులు నాశనం అవుతుంటే లాభం మాత్రం ఫార్మసీ కంపెనీలకే చేరుతోందన్నారు. రైతుల కోసం పోరాడుతున్న నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం తగదని మండిపడ్డారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగంలో 40 కిలోమీటర్ల అలైన్మెంట్‌ను మార్చకపోతే రైతుల ఉద్యమం మరింత ఉధృతమవుతుందని హెచ్చరించారు. "ప్రజా పాలన అని చెప్పుకుంటూ వాస్తవానికి ఫార్మసీ కంపెనీలకు బానిసలుగా మారింది కాంగ్రెస్ ప్రభుత్వం. రైతులను రక్షించాల్సిన ప్రభుత్వం వారినే నష్టపరుస్తోంది" అని ఆడెపు సురేష్‌కుమార్ ధ్వజమెత్తారు.

## న్యాయవాది కిరణ్ కుమార్ గౌడ్ అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే బీగాల

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కల్లెడ గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది, మాజీ జీపీపీ, టిఆర్ఎస్ నాయకుడు పెద్దగాని కిరణ్ కుమార్ గౌడ్ అంత్యక్రియల్లో నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా పాల్గొన్నారు. ప్రముఖ న్యాయవాది కిరణ్ కుమార్ గౌడ్ ఇటీవల గుండెపోటుతో ఆకస్మాత్తుగా మరణించిన విషయం తెలుసుకున్న బిగాల హుటాహుటిన కల్లెడ గ్రామానికి చేరుకున్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకునిగా ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. పార్టీ విషయంలోనే కాకుండా న్యాయ వ్యవస్థలను ఆయన పాత్ర ఎంతో కీలకమైందని గుర్తు చేసుకున్నారు. అకస్మాత్తుగా ఆయన మరణించడం పార్టీకి తీరనిలోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా కిరణ్ కుమార్ గౌడ్ కుటుంబాన్ని ఓదారుస్తూ మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ నాయకులతో కలిసి కిరణ్ కుమార్ గౌడ్ పార్థివ దేహానికి నివాళులు అర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. బిగాల తో పాటు పార్టీ నాయకులు సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, సిర్పరాజు, ఎల్. ఎన్. శాస్త్రి, చింతకాయల రాజు, మాకు రవి, ప్యాట సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (14-09-2025)m_times of varha main (13-2).qxd 9/14/2025 8:09 AM Page 6



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
14-09-2025


# ఆదివాసులపై అటవీ శాఖ అధికారుల దౌర్జన్యాలు నిలిపివేయాలి

## అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి లాల్ కుమార్




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-
జిల్లాలో ఆదివాసులపై అటవీ శాఖ అధికారుల దౌర్జన్యాలను వెంటనే నిలిపివేయాలని, అరెస్ట్ చేసిన 16 మంది ఆదివాసీ మహిళలను వెంటనే విడుదల చేయాలని, దమ్మన్నపేట అటవీ ప్రాంతంలో పోడు రైతులు వేసుకున్న గుడిసెలను, పంటను ధ్వంసం చేసిన అటవీ శాఖ అధికారులపై కేసులు పెట్టాలని అఖిల భారత రైతు కూలి సంఘం(ఏఐకేఎంఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ లాల్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని మార్క్స్ భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా పత్రికా విలేకరులను రానీయకుండా పోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని దమ్మన్నపేట అటవీ ప్రాంతంలో పోడు చేసుకుని సాగు చేస్తూ అనేక తరాల నుండి ఆదివాసులు తమ జీవనాన్ని కొనసాగిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న సందర్భంలో అటవీ శాఖ అధికారులు రిజర్వుడ్ ఫారెస్ట్ పేరుతో ఆదివాసులను అడవులకు నుండి వెళ్ళగొట్టడానికి అనేక రకాల ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. పులుల మీద ఉన్న ప్రేమ ఆదివాసి గిరిజనులపై ఈ ప్రభుత్వానికి లేదు అని, అందుకనే జీఓ నెంబర్ 49 ని తీసుకువచ్చి, అడవుల నుండి ఆదివాసులను వెళ్ళగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దమ్మన్నపేటలో దాదాపు 80 ఎకరాలలో వారు సాగు చేసుకుని పత్తి పంట పెట్టుకుంటే ఆ పత్తి పంటను అటవీశాఖ అధికారులు దౌర్జన్యంగా ధ్వంసం చేస్తూ, వారి గుడిసెలను తొలగిస్తూ, వారిని అరెస్టు చేస్తూ, భయభ్రాంతులను గురి చేస్తూ, ఆదివాసుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. అమాయకమైన ఆదివాసుల మీద దాదాపుగా 300 మంది పై చిలుక అటవీ శాఖ అధికారులు, పోలీసులు వీరంగం సృష్టిస్తున్నారన్నారు. ఒకవైపు ప్రజా పాలన పేరుతో రేవంత్ ప్రభుత్వం తాము పోడు రైతులందరికి పట్టాలిస్తామని, హామీల వర్షం కురిపిస్తూ, మరోవైపు ఆదివాసులపై సవితి తల్లి ప్రేమ చూపిస్తుందని ఆరోపించారు. పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా పత్రికా విలేకరులను సైతం అక్కడికి పోనీయకుండా ఆపి , ఆదివాసులను ఉగ్రవాదులుగా చూస్తున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జెసిబిలతో అడవి శాఖ అధికారుల సాయంతో, పోలీసుల అండదండలతో ఆదివాసులను అడవుల నుండి వెళ్లగొట్టడానికి సర్వ ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం అరెస్టు చేసిన ఆదివాసి మహిళలను వెంటనే విడుదల చేయాలని యధావిధిగా ఉండే విధంగా చూడాలని, ధ్వంసమైన పంటకు నష్టపరిహారం చెల్లించాలని, దీనికి కారకులైన వారి పైన చట్టపరమైన కేసులు పెట్టి, వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల పోడు కొట్టుకున్న రైతాంగాన్ని ఏకం చేసి, ఉద్యమానికి ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు తిరుపతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ తిరుపతి, పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్, నాయకులు నరేష్, దినేష్, రవి, బషీర్, రమేష్ లు పాల్గొన్నారు.

## షీ టీం అదుపులో పోకిరీలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-
జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని రాముని చెరువు ఉద్యానవనం వద్ద అల్లరిచేస్తూ,ఈవ్ టీజింగ్ కి పాల్పడుతున్న పోకిరీలను శనివారం అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా షీ టీం ఇంచార్జ్ ఎస్ఐ ఉషారాణి తెలిపారు. కొంతకాలంగా పలువురు బాలురులు ఉద్యానవనం వద్ద విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు సమాచారం అందడంతో నిఘా ఏర్పాటు చేశామన్నారు. శనివారం బాలికలతో అసభ్యంగా ప్రవర్తిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకొని షీ టీమ్ కార్యాలయానికి తరలించామని, వారికి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి, చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## భారీ వర్షాలు.. రహదారులు గుంతలమయం..




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రహదారులు గుంతల మయంగా మారాయి. నసురుల్లాబాద్ మండలంలో బాన్సువాడ నుంచి నిజాంబాద్ వెళ్లే జాతీయ రహదారిపై పెద్ద గుంత పడడంతో బాన్సువాడ నుంచి నిజాంబాద్ కు వెళ్లే జాతీయ రహదారిపై పెద్ద గుంట ఒక ద్విచక్రవాహనదారుడు పడిప్రమాదాన్నినివారించుకున్నారు. స్థానికులు గుంటల్లో సంచులు ఏర్పాటు చేశారు. రహదారి ధ్వంసంతో వాహనదారులు కష్టాలు ఎదుర్కొంటున్నారు. అధికారులు గుంటలు పూడ్చి రోడ్డు రిపేర్ చేయాలని కోరారు.

## ఎస్టీ బాలికల కళాశాల వసతి
# గృహం వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ
నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్టీ బాలికల కళాశాల వసతి గృహం వార్డెన్ ను సస్పెండ్ చేయాలని అఖిల భారత విద్యార్థి పరిషత్ డిమాండ్ చేసింది. ఇందూరు జిల్లా కేంద్రంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం జరిగింది. ఈ సమావేశం పాల్గొన్న ప్రాంత హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజ్ కుమార్ మాట్లాడుతూ ఇందూర్ జిల్లాలో హాస్టల్స్ లో కనీస మౌలిక సదుపాయాలు లేవని జిల్లా కేంద్రంలోని ఎస్టి బాలికల వార్డెను విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా ఇబ్బందులకు గురిచేస్తుంది అని అన్నారు. ఈ విషయమును జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి దృష్టికి తీసుకెళ్తే వార్డెన్ను అప్పులు చేసి పెడుతున్నారని, మీరు ఎందుకు ప్రశ్నిస్తున్నారని అధికారి మాట్లాడడం సిగ్గుచేటు అని అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి గిరిజన అభివృద్ధి అధికారిపై, వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాంత కార్య సమితి సభ్యులు
అమృత్ చారి, దుర్గ దాస్ తదితరులు పాల్గొనారు.

## సమగ్ర శిక్షా ఉద్యోగులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ
తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెగ్యులరైజ్ చేస్తానని ఇచ్చిన హామీకి నేటికీ రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ మా సమస్యల పరిష్కారంలో చొరవ చూపకపోవడం బాధాకరం అని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు కే. రాజు, ఉపేందర్ తెలిపారు. ముఖ్యంగా హనుమకొండ ఏకశిలా పార్కు వేదికగా సెప్టెంబర్ 13, 2023 రోజున ముఖ్యమంత్రి అప్పటి పిసిసి అధ్యక్షుని హోదాలో వంద రోజుల్లో మా ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది, అప్పుడు మిమ్మల్ని సగౌరవంగా పిలిచి సచివాలయం వేదికగా చాయ్ తాగే లోపు జీవో ఇచ్చి రెగ్యులరైజ్ చేస్తానని హామీ ఇచ్చినందున ఈ రోజును మేము ప్రామిస్ డే గా భావిస్తూ ముఖ్యమంత్రికి మరొక్క మారు గుర్తు చేస్తున్నామని పేర్కొన్నారు. అంతేకాకుండా విద్యావ్యవస్థలో కష్టపడి పని చేస్తున్న సరైన వేతనాలు లేక ఉద్యోగ భద్రత లేక తీవ్రమైన ఇబ్బందుల పాలవుతున్నామని, గత సంవత్సరం నిర్వహించిన సమ్మె విరమణ హామీలను గౌరవ ప్రభుత్వ పెద్దలు ఆర్థిక ఆర్థిక అంశాలుగా విభజించి ఆర్థిక అంశాలను మూడు నెలల్లో ఆర్థికేతరా అంశాలను 15 రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చి సమ్మె విరమింప చేసిన కేవలం రెండు, మూడు అంశాలు మినహా అన్ని సమస్యలకు పరిష్కార మార్గాలు చూపలేదని, తక్షణమే ప్రభుత్వ పెద్దలు స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆరోగ్య కార్డు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రకటించాలని, సమ్మె విరమణ ఒప్పందాలను అమలుపరచాలని కోరారు.

## ఉదయ్ భాను చిబ్ ను కలిసిన జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ
జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ ను జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. గాంధీ భవన్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథులుగా జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్, పిసిసి చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన ఓటు చోర్ యాత్రలో భాగంగా ప్రతి బూత్ లో యూత్ కాంగ్రెస్ నాయకులు దొంగ ఓట్లను గుర్తించాలి అని అన్నారు. అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కు 20% టిక్కెట్లు ఇవ్వాలని కోరిన జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ అక్కడే ఉన్న పిసిసి చీఫ్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్ వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు విక్కి యాదవ్, నరాల నిహార్, వెంకట్ రామారావు, రఘునాథ్, వివిధ అసెంబ్లీల అధ్యక్షులు బైండ్ల ప్రశాంత్, చరణ్ గౌడ్, మెయిన్ తదితరులు పాల్గొన్నారు.



## ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ రెజ్లింగ్ పోటీలకు సంతోషి, అనిత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్
ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు నిజామాబాద్ జిల్లాకు చెందిన ఇద్దరు మహిళ ఫిజికల్ డైరెక్టర్లు ఎంపికయ్యారు. ఇటీవల హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియంలో జరిగిన ఈ ఎంపికల్లో రుద్రూర్ బాయ్స్ హై స్కూల్ లో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న సంతోషి, అదేవిధంగా గుండారం జిల్లా పరిషత్ హై స్కూల్లో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న అనిత తమదైన శైలిలో ప్రతిభ నైపుణ్యతలను ప్రదర్శించారు. దీంతో ఆయా వ్యక్తిగత శరీర బరువు కేటగిరిలో ప్రతిభ నైపుణ్యత ప్రదర్శించిన వీరు ఇరువురు తెలంగాణ రాష్ట్ర రెజ్లర్ల బృందంలో చోటు సాధించారు. ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో డిసెంబర్ లో ఢిల్లీలో జరిగే రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రాతినిధ్యం వహించనున్నారు.

## శిధిలావస్థ ఇళ్లలో ఉన్న ప్రజలను అప్రమత్తం చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్
బిక్కనూర్ మండల పరిధిలోని శిథిలావస్థలో ఉన్నటువంటి ఇళ్లలో నివసించే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికంగా కురిసే వర్షాల వలన వారికి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని వారికి కనీస మౌలిక సదుపాయాలు కల్పించి సురక్షిత ప్రాంతాలకు పంపించాలని టిఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు దేవర లక్ష్మి అధికారులకు పత్రికాముఖంగా విన్నవించడం జరిగింది. భారీ వర్షాల కారణంగా రెండు రోజుల క్రితం శిథిలావస్థలో ఉన్నటువంటి గోడ కూలి ఒక వ్యక్తి మృతి చెందడం జరిగిందని మళ్లీ అలాంటి స్థితి కలగకుండా చూడాలని తెలియజేశారు.

## అంబేద్కర్ అవార్డు గ్రహీత బంగారు సాయిలుకు సన్మానం...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:
నిజాంబాద్ లోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో శనివారం అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత బంగారు సాయిలు ను ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య అభినందించారు. ఈ సన్మాన కార్యక్రమంలోబాన్సువాడ డివిజన్ నాయకులు గైని రవి, మన్నే చిన్న సాయిలు, దళిత సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని బంగారు సాయిలు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, పాల్గొన్నారు.



# రాజీ మార్గమే.. రాజా మార్గం...

### కోర్టులో గెలిస్తే ఒక్కరే గెలుస్తారు రాజీమార్గం ద్వారా వెళితే ఇద్దరు గెలుస్తారు
### క్షేనీకావేశానికి వెళ్లి సమయాన్ని డబ్బును వృధా చేసుకోవద్దు
### ఘనంగా తుంగతుర్తి కోర్టులో లోక్ అదాలత్
### తుంగతుర్తి సివిల్ కోర్టు జడ్జి గౌస్ పాషా




టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)
జాతీయ లోక్ అదాలత్ తుంగతుర్తి కోర్టులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ గౌస్ పాషా కక్షిదారులను ఉద్దేశించి ప్రసంగించారు. చిన్నచిన్న తగాదాలతో ఆవేశంతో ఘర్షణలు పడి కొట్టుకొని కేసు రావడం వల్ల ఇరుపక్షల వారు ఆర్థికంగా మానసికంగా కృంగిపోతారు. అందుకే గౌరవ సుప్రీంకోర్టు లో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు కేసులను త్వరగా పరిష్కారం చేసి వారి ఆర్థిక భారాన్ని వాళ్ళ సమయాన్ని వాళ్ళ మానసిక స్థితిని కాపాడే అందుకే కృషి చేస్తుందని చెప్పారు. అదేవిధంగా కోర్టులో గెలిస్తే ఒక్కరే గెలుస్తారు అదే రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకుంటే ఇద్దరు గెలుస్తారు అని చెప్పారు. అదేవిధంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నేపర్తి జ్ఞాన్ సుందర మాట్లాడుతూ ఈ కేసుల్లో ఇరుక్కున్నవారు పెట్టినవారు పెట్టబడిన వారికి వాస్తవం ఏమిటో వారికి తెలుసు కానీ కక్షలతోని అక్రమ కేసులు పెట్టుకుని ఒకరిని మరొకరు బాధించడం మానవత్వం కాదని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి మనిషి మంచి మనసుతో ఆలోచన చేస్తే తనే ఒక న్యాయమూర్తి అని అన్నారు. మంచి మనసుతో ఆలోచించేస్తే తనే ఒక న్యాయవాది తమ అంతరాలలో తమ హృదయంలో మనసులో సంఘర్షణ జరిగినప్పుడు వాస్తవమేమిటో వారికి తెలుసు కానీ వ్యక్తిగత కక్షలతోని పోలీస్ స్టేషన్ కి వెళ్లి కోర్టు చుట్టూ తిరగడం వలన ఇరుపక్షాలకు నష్టమేనని పేర్కొన్నారు. కోర్టుకు హాజరైన కక్షదారులందరికీ భోజనం మంచినీరు ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కె వెంకటేశ్వర్లు, సెక్రటరీ ఎం రవి కుమార్, ట్రెజరర్ బి సతీష్, వజీర్, నాగరాజు, చంద్రమౌళి, శ్రీనివాస్, తుంగతుర్తి నాగరం సిఐ స్ఐలు కూడా పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# మత్స్యశాఖ మహిళా సంఘాలకు ప్రభుత్వం చేయూత



### రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ జిల్లాలోని మత్స్యశాఖ మహిళా సంఘాలకు చేయూత అందించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద తెలిపారు. శనివారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం భవనంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్ లతో కలిసి మత్స్యకారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ మాట్లాడుతూ, ప్రభుత్వం అన్ని రంగాలను అభివృద్ధి చేయడంతో పాటు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ఇందిరా మహిళా శక్తి పథకం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు ఇతర కార్యక్రమాల ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో మత్స్యశాఖ మహిళా సహకార సంఘాలను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, ప్రతిపాదిత మహిళా సహకార సంఘాన్ని తెలంగాణ సహకార సంఘాల చట్టం 1964 ప్రకారం నిబంధనలకు లోబడి రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 132 సంఘాలు నమోదు అయి ఉన్నాయని, సంఘ సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే ప్రభుత్వం 5 లక్షల రూపాయల వరకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో మత్స్యకారుల మహిళా సంఘాలకు ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. రేషన్ కార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేసేందుకు 12 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని తెలిపారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, అధికార యంత్రాంగం సమన్వయంతో సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం 134 మంది మత్స్యకార సహకార సంఘ సభ్యులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 31లోగా రబీ సిఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



రబీ సీజన్ 2024-25 నకు సంబంధించిన సిఎంఆర్ లక్ష్యాలను అక్టోబర్ 31లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, రైస్ మిల్లర్ల తో సిఎంఆర్ లక్ష్యాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, 2024-25 రబీ సీజన్ కు సంబంధించిన సిఎంఆర్ లక్ష్యాలను అక్టోబర్ 31లోగా పూర్తి చేసే విధంగా అధికారులు, రైస్ మిల్లర్లు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన ధాన్యాన్ని ప్రతి రోజు మిల్లింగ్ చేసి సిఎంఆర్ చేయాలని, గడువులోగా సిఎంఆర్ లక్ష్యాలు పూర్తి చేయాలని, పూర్తి చేయని యెడల రైస్ మిల్లులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో నూతన జిఎంకు ఘన సన్మానం



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
ఏరియా నూతన జిఎంగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎన్ రాధాకృష్ణను శనివారం పలువురు పట్టణ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ ను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లూరి లక్ష్మణ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మహంత్ అర్జున్ కుమార్, నాయకులు ఓరగంటి సురేందర్, శ్రీరామ్మోజు సాయితేజ లు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని 23వ వార్డు లక్ష్మీ నగర్ రోడ్ నెంబర్ 1 లో విద్యుత్ సర్వీస్ తీగలు కిందకి ఉండి ప్రమాదకరంగా ఉందని సింగరేణి విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, సీనియర్ సిటిజన్, లక్ష్మీ నగర్ నివాసి గజెల్లి వెంకటయ్య శనివారం ప్రకటనలో కోరారు. కిందికి ఉన్న సర్వీస్ కేబుల్ ను సరి చేయాల్సిందిగా విద్యుత్ అధికారులు ఫిర్యాదు చేసినప్పటికి, వారు పట్టించుకోకపోవడం వారి బాధ్యతరాహిత్యమని ఆరోపించారు. వెంటనే విద్యుత్ సర్వీస్ కేబుల్ ను సరిచేయాలని కోరారు. విద్యుత్ సర్వీస్ కేబుల్ తో ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే దానికి పూర్తి బాధ్యత విద్యుత్, ప్రభుత్వ అధికారులే వహించాల్సి ఉంటుందన్నారు.



# పట్టణంలో పర్యటించిన రాష్ట్ర మంత్రి వివేక్



### పలువురు బాధిత కుటుంబాల పరామర్శ

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి,చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి శనివారం మార్నింగ్ వాక్ లో భాగంగా పట్టణంలోనీ పలు వార్డులలో పర్యటించారు. పట్టణంలోని 19వ వార్డు చెంచుకాలనీలో నిన్న కురిసిన భారీ వర్షాలకు పలు గృహాలు నీటితో నిండడం వలన పడిన ఇబ్బందులను స్థానిక మహిళలు మంత్రి వివేక్ దృష్టికి తీసుకువెళ్లి, సంబంధిత అధికారులుతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాషా ను,14వ వార్డు నాయకుడు కనకం రామకృష్ణ లు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాల పాలు కాగా వారిని పరామర్శించారు. 15వ వార్డు కోలా అరుణ్ కుమార్, మారుతి నగర్ మంచికట్ల శంకరయ్య లు అకాల మరణం చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, నాయకులు సోత్కు సుదర్శన్, పుల్లూరి లక్ష్మణ్, నేరువట్ల శ్రీనివాస్, పైడిమల నర్సింగ్, మంకు రమేష్, సోత్కు ఉదయ్, ఆకారం రమేష్, బండి సదానందం, కనకం రాజు, మాయ తిరుపతి, రాయబారపు కిరణ్, బండి శంకర్ గౌడ్, ఎర్ర రాజు, రాచర్ల గణేష్, చోటే మియా, సురేందర్, కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రహ్మానందం ప్రతిభ కలిగిన నటుడు

### తెరపై ఆయన కనిపిస్తేనే ఆనందం

### ఆత్మకథ పుస్తకాన్ని ఆవిష్కరించిన వెంకయ్య

న్యూఢిల్లీ: తెలుగు సినిమా పరిశ్రమకు దొరికిన వజ్రం హాస్యనటు-డు బ్రహ్మానందం. తెలుగు చిత్రాల్లోనే కాకుండా అనేక విభిన్న భాషా చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేకస్థానం సంపాదించుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా పరిచయం అక్కర్లేని వ్యక్తిగా ఎదిగిన ఆయన ప్రయాణం ఎంతోమందికి మార్గదర్శకం. బ్రహ్మానందం తాజాగా రాసిన తన ఆత్మకథ పుస్తకాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. స్క్రీన్ మీద బ్రహ్మానందం కనిపిస్తేనే ప్రేక్షకులకు నవ్వొస్తుందని వెంకయ్య నాయుడు అన్నారు. బ్రహ్మానందం హిందీ, ఇంగ్లిష్ లో మి అండ్ మై పేరుతో పుస్తకాన్ని రాయగా, ఈ పుస్తకాన్ని ఢిల్లీలో వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ.. బ్రహ్మానందం సినిమాల్లో ఎనలేని పేరును సంపాదించుకున్నారు. ఆయన జీవిత చరిత్రను హిందీ, ఇంగ్లిష్ లో తీసుకొచ్చారు. ఆ పుస్తకాన్ని నేను ఆవిష్కరించడం సంతోషంగా ఉంది. బ్రహ్మానందం ఇప్పటికే 1200 ల సినిమాల్లో నటించారు. ఆయన ప్రేక్షకులకు ఎప్పటికీ ఫేవరెట్. ఆయన పుస్తకం ఆరు భాషల్లో వస్తోంది. బ్రహ్మానందం స్క్రీన్ మీద కనిపిస్తేనే ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారు. బ్రహ్మానందం ఇప్పటికీ సినిమాల్లో నటిస్తూనే ఉన్నారు.

# ప్రజల ఆశీస్సులతో ఆరోగ్యంగా మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు

### పరామర్శించిన పలువురు జర్నలిస్ట్ లు, రాజకీయ, కుల సంఘాల నాయకులు

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-.**



గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు ప్రజల ఆశీస్సులతో ఆరోగ్యంగా ఉన్నారని పలువురు జర్నలిస్టులు, రాజకీయ కుల సంఘాల నాయకులు తెలిపారు. పట్టణంలోని ఓదెలు నివాసంలో శనివారం జిల్లాకు చెందిన పలువురు జర్నలిస్టులు, రాజకీయ, కుల సంఘాల నాయకులు ఓదెలు పరామర్శించారు. ఈ సందర్భంగా బీసీ సమాజ్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరేడ్ల శ్రీనివాస్, పట్టణ సీనియర్ నాయకుడు ఎండి అబ్బాస్ లు మాట్లాడుతూ, గత కొన్ని నెలలుగా మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు అనారోగ్యంతో హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొంది, క్షేమంగా తిరిగి రావడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. మూడుసార్లు ఎమ్మెల్యేలుగా ప్రజలకు సేవలందించిన ఆయన ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు సాధించుకొని, ప్రజల మనస్సులో చెరగని ముద్ర వేశారని తెలిపారు. రాజకీయాల్లో పార్టీలకు అతీతంగా సేవలందించి, అజాత శత్రువుగా ఆయన పేరు గఢించారన్నారు. ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నప్పుడు ఆయన కోలుకోవాలని ప్రజలందరూ ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆయనపై ప్రజలకున్న అపార అభిమానానికి నిదర్శనమని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం జిల్లా అధ్యక్షుడు బర్ల సదానందం, జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు గుంట శ్రీశైలం, మొగుళ్లపల్లి దామోదర్, రాగిడి రాంరెడ్డి, శనిగారపు జనార్ధన్, విజయ్, గూడూరు వెంకట్ రాజం, యాది రెడ్డి, రాజేందర్, శ్రీనివాస్, ఓ సాగర్ బాబు, ఎండి మజార్ లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుస్తుందో లేదో..

### మంత్రి జూపల్లి సంచలన వ్యాఖ్యలు

ఆదిలాబాద్: మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను హామీలు ఇవ్వనని.. ఎందుకంటే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందో లేదో తెలియదని షాకింగ్ కామెంట్స్ చేశారు. అందుకే తాను హామీలు ఇవ్వనని చెప్పుకొచ్చారు. తన వంతుగా ప్రయత్నం మాత్రం చేస్తానని పేర్కొన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు. తన నియోజకవర్గంలోనూ హామీలు ఇవ్వనని తెలిపారు. ప్రజలకు ఏం పనులు కావాలో వాటిని మాత్రమే చేస్తానని స్పష్టం చేశారు. శుక్రవారం బోథ్‌లో ఇందిరమ్మ నమూనా గృహం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ క్రమంలో మంత్రి జూపల్లి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. అయితే, మంత్రి జూపల్లి చేసిన ఈ వ్యాఖ్యలపై టీపీసీసీ ఎలాంటి చర్యలు తీసుకుంటు-ందోనని కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుకుంటున్నారు.

# అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

### రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద తెలిపారు. శనివారం జిల్లాలోని చెన్నూరు మున్సిపల్ పరిధిలో రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూరు మండల తహాశీల్దార్ మల్లికార్జున లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ క్రమంలో చెన్నూరు మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులోని పోలబోయిన రమేష్ ఇంటి నుండి పోలోజి సత్యం ఇంటి వరకు అంచనా విలువ 6 లక్షల 80 వేల రూపాయల డిఎంఎఫ్టి నిధులతో అంతర్గత సిసి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా పథకాలతో పాటు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇందిరా మహిళా శక్తి పథకంతో స్వయం సహాయక సంఘాలకు రుణ సదుపాయం కల్పించడంతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చెన్నూరు మండల కేంద్రంలో గల గోదావరి పుష్కర ఘాట్ ను పరిశీలించారు. 2027 లో జరగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు



చేపట్టిందని తెలిపారు. పుష్కర ఘాట్ ప్రాంతంలో త్రాగునీరు, పారిశుధ్యం, తాత్కాలిక గదులు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర వైద్య సేవలు ఇతర అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుంటూ ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వృద్ధులు పుష్కర ఘాట్ వరకు వెళ్లేందుకు ప్రత్యేక ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇతరులు ఎవరైనా వాహన పార్కింగ్ ప్రాంతంలో వాహనాలు నిలిపి నడక ద్వారా పుష్కర ఘాట్ కు చేరుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పుష్కరాల నిర్వహణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
14-09-2025
8


# ఆశాజనకంగా పిఎల్ఆర్ బోనస్ సాధించి తీరుతాం

## పిఎల్ఆర్ బోనస్ కొరకు సెప్టెంబర్ 22న ఢిల్లీలో సమావేశం






**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
దేశవ్యాప్తంగా బొగ్గు గని కార్మికులకు పర్ఫార్మన్స్ లింక్డ్ రివార్డ్ (పిఎల్ఆర్ బోనస్) ఆశాజనకంగా సాధించి తీరుతామని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వేజ్ బోర్డు సభ్యులు మంద నరసింహారావు, ఏఐసిడబ్ల్యూఎఫ్ జాతీయ కార్యదర్శి అల్లి రాజేందర్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పిఎల్ఆర్(దీపావళి బోనస్) స్టాండర్డైజేషన్ కమిటీ సమావేశం సెప్టెంబర్ 22, 2025న న్యూఢిల్లీలోని కోలిండియా కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి సిఐటియు తోపాటు ఏఐటియుసి, ఐఎన్టియుసి, బిఎంఎస్ హెచ్ఎంఎస్ జాతీయ కార్మిక సంఘాల నేతలు, కోలిండియా, సింగరేణి యాజమాన్య ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఈమేరకు సిఐఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హెచ్ఆర్ అండ్ ఐఆర్ గౌతమ్ బెనర్జీ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సమావేశంలో కమిటీ చైర్మన్, ఎంసిఎల్ సిఎండి ఉదయ్ కోలే, సిఐఎల్ డైరెక్టర్ హెచ్ఆర్ వినయ్ రంజన్, సిఐఎల్, అన్ని అనుబంధ యూనిట్ల డైరెక్టర్లు, హెచ్ఆర్ లు, సింగరేణి డైరెక్టర్ పి, ఏ అండ్ డబ్ల్యూ గౌతమ్ పోట్రు, బిఎంఎస్ నుండి సుధీర్ ఘుర్డే, సుజిత్ సింగ్, హెచ్ఎంఎస్ నుండి శివకుమార్ యాదవ్, శివకాంత్ పాండే, ఏఐటియుసి నుండి రామేంద్ర కుమార్, సిఐటియు నుండి డిడి రామానందన్, ప్రత్యామ్నాయ సభ్యులుగా బిఎంఎస్ నుండి టిఎస్ పవన్ కుమార్, హెచ్ఎంఎస్ నుండి రియాజ్ అహ్మద్, ఏఐటియుసి నుండి హరిద్వార్ సింగ్, సిఐటియు నుండి ఆర్పి సింగ్ లు హాజరవుతున్నారని తెలిపారు. కార్మికులు ఇచ్చిన బలంతో కార్మిక సంఘాల ఐక్యతతో గత సంవత్సరం 93750 రూపాయలు పిఎల్ఆర్ బోనస్ సాధించడం జరిగిందని గుర్తు చేశారు. ఈసారి సైతం అన్ని కార్మిక సంఘాలను కలుపుకుని, ఐక్యతతో గత సంవత్సరం కన్నా ఎక్కువగా పెంచడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ పిఎల్ఆర్ బోనస్ కోలిండియా కార్మికులకు దసరా పండుగ ముందు చెల్లిస్తుండగా, సింగరేణిలో మాత్రం దీపావళి పండుగ ముందు చెల్లించడం ఆనవాయితీగా వస్తుంది.

# వర్షానికి కూలిన ఇల్లు

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



నిన్న కురిసిన భారీ వర్షానికి పట్టణంలోని యాపల్ ప్రాంతంలోని శివకేశవ ఆలయం ముందర గల నడిమెట్ల పోశం ఇల్లు కూలిపోయింది. రాత్రి సమయంలో ఇంట్లో ఎవరి లేకపోవడంతో భారీ ప్రాణ నష్టం తప్పింది. నిరుపేద కుటుంబానికి చెందిన పోశం ఇల్లు శుక్రవారం కురిసిన భారీ వర్షానికి కూలిపోవడంతో, ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో కుటుంబ సభ్యులు తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ప్రభుత్వాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి, పోశం కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు. రికార్డు తేగానే డొక్కాడని పోశం కుటుంబానికి ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బాధితులకు ఆర్థిక సహాయం అందించాలని, అది విదంగా ఇందిరమ్మ గృహకల్పం కింద పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో 3500 కేసుల పరిష్కారం..

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ వీరయ్య

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
జాతీయ అదాలత్ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని న్యాయస్థానాలకు సంబంధించిన 3 వేల 500 కేసులను రాజీ మార్గంలో పరిష్కరించడం జరిగిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ వీరయ్య శనివారం ప్రకటనలో తెలిపారు. శనివారం దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశానుసారం దేశవ్యాప్తంగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఏ నిర్మల, సీనియర్ సివిల్ జడ్జ్ డి రామ్ మోహన్ రెడ్డి, జూనియర్ సివిల్ జడ్జిలు కవిత, నిరోష, కృష్ణ తేజ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వీరయ్య మాట్లాడుతూ, రాజీ మార్గంతో ఇరువర్గాల వారిని కేసుల నుండి విముక్తి పొందాలని, ఇందుకు రాజీమార్గమే రాజ మార్గమని తెలిపారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 9 లోక్ అదాలత్ బెంచ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. లోక్ అదాలత్ వలన కక్షిదారులు సమయం వృధా కాకుండా, ఇరు వర్గాల వారు గెలిచినట్టుగా అంతిమ తీర్పుగా ఉంటుందని తెలిపారు. 3 వేల 500 కేసులలో 30 సివిల్ దావాలు, 15 మోటారు వాహనం పరిహారం కేసులు, 339 క్రిమినల్ కేసులు, 43 సైబర్ క్రైములు, మద్యం సేవించి నడిపిన వాహనం కేసులు, 45 ప్రిలిటిగేషన్ కేసులు, ఇతర కేసులు 3 వేల 100 కేసులు పరిష్కరించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రతినిధులు, పోలీసు శాఖ అధికారులు, కక్షిదారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలను సామరస్యంతో పరిష్కరించుకోవాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
సమస్యలను సామరస్యంతో పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో డిసిపి ఏ భాస్కర్ తో కలిసి దండేపల్లి మండలం దమ్మన్నపేట గ్రామ గిరిజనులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, సమస్యలను సామరస్యంతో పరిష్కరించుకోవాలని, దాడులకు పాల్పడకూడదని తెలిపారు. సెప్టెంబర్ 12న దండేపల్లి మండలం దమ్మన్నపేట, మామిడిగూడ గ్రామాలలో జరిగిన ఘటన పై దమ్మన్నపేట గ్రామ గిరిజనులతో సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా సామరస్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. అటవీ ప్రాంతాలలో కమ్యూనిటీ ఫారెస్ట్ మేనేజ్మెంట్ క్రింద గిరిజనులు వెదురు పంట సాగుకు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అటవీ ప్రాంతాలలోని గిరిజనులు అటవీ భూములలో వెదురు పంట సాగు చేసేందుకు గుంతలు త్రవ్వడం, మొక్కలకు నీటిని అందించడం, యూరియా ఇతర పనులకు నిధులు మంజూరు చేయడమే కాకుండా వెదురు పంటను విక్రయించుకుని ఆదాయం పొందేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, గిరిజనులు ఆర్థికంగా ఎదిగేందుకు చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భౌతిక దాడులకు పాల్పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గిరిజనుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# చుక్కనీటినీ వదలొద్దు

## మళ్లింపులపై వాదించండి



మొదటి పేజీ తరువాయి)..

శ్రీశైలం రిజర్వాయర్ నిండకముందే పోతిరెడ్డిపాడు నుంచి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా రోజుకు పది టీఎంసీల నీటిని ఏపీ మళ్లిస్తున్నదనీ, ఇతర బేసిన్లకు తరలించుకుపోతున్నదని ఎత్తిచూపారు. ఎక్కడపడితే అక్కడ కాల్వల సామర్థ్యం పెంచుకోవటంతో పాటు పట్టిసీమ, పులిచింతల, చింతలపాడు వరకు ఏపీ అక్రమంగా నీటిని తరలిస్తున్న అంశాలన్నింటినీ ట్రిబ్యునల్‌కు నివేదించాలని ఆదేశించారు. కృష్ణా నీటిని ఏపీ అక్రమంగా మళ్లించటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్‌తో పాటు పులిచింతల వద్ద ఉన్న జల విద్యుత్తు ప్రాజెక్టులు మూత పడే ప్రమాదం ముంచుకు వచ్చిందన్నారు. తక్కువ ఖర్చుతో ఉత్పత్తయ్యే జల విద్యుత్తు ఉత్పత్తికి విఘాతం కలుగుతున్నదని తెలిపారు. వాటిని కూడా ట్రిబ్యునల్ ముందు ప్రస్తావించాలన్నారు.

### హక్కులున్నారు..అర్హతలున్నారు

కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రం కావటంతో తెలంగాణకు రావాల్సిన హక్కులు, నీటి వాటాలను సాధించుకునేందుకు అన్ని అర్హతలున్నాయని సీఎం అన్నారు. సాగు, తాగునీటి అవసరాలతో పాటు మెట్ట, కరువు ప్రాంతాలైన ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలకు కృష్ణా జలాలు తప్ప గత్యంతరం లేదనే విషయాన్ని ట్రిబ్యునల్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇప్పటి వరకు తెలంగాణలో తలపెట్టిన ప్రాజెక్టులు పూర్తి చేయక పోవడం వల్లనే కృష్ణా జలాలను తెలంగాణ వినియోగించుకోలేకపోయిందని గుర్తు చేయాలన్నారు. వాదనలను వినిపించేందుకు ఇదే సరైన అవకాశమన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంతో పాటు, కృష్ణా నదీ జలాల్లో రావాల్సిన వాటాల భవిష్యత్తును దిశానిర్దేశం చేసే వాదనలు కావటంతో ఈ అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లో జారవిడుచుకోవద్దని న్యాయ నిపుణులకు సీఎం సూచించారు.

# వందే భారత్ రైలును ప్రారంభించనున్న కేంద్రమంత్రి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
కేంద్ర హెూం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సెప్టెంబర్ 15, 2025న మంచిర్యాల్ స్టేషన్‌లో జరుగనున్న కార్యక్రమంలో నాగ్‌పూర్ - సికింద్రాబాద్ - నాగ్‌పూర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును మంచిర్యాల్ రైల్వే స్టేషన్‌లో అదనపు స్టాప్‌జితో జెండా ఊపి ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి ఇతర ప్రముఖులు, సీనియర్ రైల్వే అధికారులు సైతం హాజరుకానున్నారు.రైలు నంబర్ 20101/20102 నాగ్‌పూర్ - సికింద్రాబాద్ - నాగ్‌పూర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు తెలంగాణను మహారాష్ట్ర రాష్ట్రంతో కలిపే ముఖ్యమైన రైలు. అదనపు స్టాపేజీ సదుపాయంతో, మంచిర్యాల, సమీప ప్రాంత ప్రజలకు ఇప్పుడు ప్రీమియం డే జర్నీ ప్రయాణాన్ని అనుభవించగలుగుతారు. ఇది నాగ్‌పూర్ - సికింద్రాబాద్ వైపు వేగవంతమైన ప్రయాణ ఎంపిక అవుతుంది. ముఖ్యంగా ఈ రైలు తెలంగాణలోని కాజీపేట , రామగుండం, బల్హార్షా , సేవాగ్రామ్ , చంద్రపూర్ స్టేషన్లను సైతం కలుపుతుంది, తద్వారా మంచిర్యాల ప్రజలకు అదనపు ప్రయాణ సౌకర్యాన్ని అందిస్తుంది. మంచిర్యాల పరిసర ప్రాంతాల ప్రజలకు ఇది మొదటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు. ఈ రైలు తక్కువ ప్రయాణ సమయంతో సౌకర్యవంతమైన పగటి ప్రయాణాన్ని అందిస్తూ, రైలు వినియోగదారులు తమ ప్రయాణ ప్రణాళికను మరింత సౌకర్యవంతంగా ప్లాన్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. మంచిర్యాల లో స్టాపేజి ఏర్పాటు చేయడం వలన వాణిజ్యం, వర్తకం మెరుగుపరచడంతో పాటు వివిధ ప్రాంతాల ప్రజల మధ్య పరస్పర ఆధారపడటాన్ని బలోపేతం చేయడంతో ఈ ప్రాంత ప్రజల సామాజిక, ఆర్థిక అభివృద్ధిని పెంచడానికి సైతం సహాయపడుతుంది.మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో అదనపు స్టాపేజి సెప్టెంబర్ 15 నుండి అమలులోకి వస్తుంది.

# ఉపపోరు తప్పదు

మొదటి పేజీ తరువాయి)..

మరి ఏ అభివృద్ధి చూసి కృష్ణమోహన్ రెడ్డి పార్టీ మారిండో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ నాయకత్వంలో కృష్ణమోహన్ రెడ్డి నమ్మి గద్వాల ఎంఎల్ఏగా గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు పంగనామాలు శఠగోపం పెట్టాడని మండిపడ్డారు. ఏదేమైనా రాష్ట్రంలో ఉప ఎన్నికలు 6 నుండి 9 నెలల్లో రావడం ఖాయమని, చిత్తు చిత్తుగా వారిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ రాష్ట్రానికి అప్పు లేదో%ఆ% ఏ మనిషికి అప్పు లేదు అన్నట్లు తెలంగాణ రాష్ట్రానికి అప్పులు పెరిగిపోయాయని రాష్ట్ర మర్యాదను తీస్తున్నార మండిపడ్డారు.



# అందరి సహకారంతోనే విజయవంతంగా వినాయక నిమజ్జనం

## శోభయాత్ర ఘనంగా నిర్వహించిన వారికి బహుమతులు

## అంజనీ పుత్ర ఆర్థిక సహాయానికి ధన్యవాదాలు

## మంచిర్యాల హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు చుంచు రాజు కిరణ్




**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
అందరి సహకారంతోనే వినాయక నిమజ్జనం, శోభయాత్ర ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని మంచిర్యాల హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు చుంచు రాజు కిరణ్ తెలిపారు. వినాయక నిమజ్జనం, శోభయాత్ర ఘనంగా నిర్వహించిన వారికి శనివారం ఎం కన్వెన్షన్ హాల్లో బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా హిందూ ఉత్సవ సమితి చేపట్టిన కార్యక్రమాలకు వెన్నుదన్నుగా నిలిచిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రముఖంగా జిల్లాలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ అయిన అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ గుర్రాల శ్రీధర్, ఎండి పిల్లి రవి, సిఎంఓ సూరినేని కిషన్ లకు ఘనంగా శాలువాతో ఘనంగా సత్కరించి, మునుముందు హిందూ పండగలకు తమ వంతు సహాయం అందించాలని కోరారు. సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా వినాయకుని నిమజ్జన శోభాయాత్ర నిర్వహించిన మండల నిర్వాహకులకు 18 మందికి బహుమతుల బహుకరణ చేశారు. అనంతరం హిందూ ఉత్సవ సమితి అధ్యక్ష కార్యదర్శులు చుంచు రాజు కిరణ్, కరుణాకర్ లు మాట్లాడుతూ, జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో తమ సమితికి సౌజన్యంగా వ్యవహరించి, శాంతియుతంగా సహకరించిన మండల నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారిని ఘనంగా సత్కరించారు. మున్ముందు ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టి హైందవ సంస్కృతిని విస్తృతం చేసే చర్యల్లో హిందూ ఉత్సవ సమితి ముందు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు బోయిని హరికృష్ణ, పూదరి ప్రభాకర్, దెబ్బేట తిరుపతి, నరసయ్య, పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా కాకర్సలను నిషేధించాలి

తయారీని నిషేధిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్ ను విచారిస్తూ సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలను చేసింది. ఢిల్లీ ఎన్ సి ఆర్ లలో బాణ సంచారం పై పూర్తి నిషేధానికి వ్యతిరేకంగా బాహ్యామైన పిటిషన్ పై సి ఏ క్యూ ఏం కు కూడా సుప్రీంకోర్టు నోటీసులను జారీ చేసింది. రెండు వారాల లోపు సమాధానం ఇవ్వాలని కోరింది. కాలుష్యాన్ని అరికట్టే విధానం దేశవ్యాప్తంగా ఉండాలని సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయ్ మాట్లాడుతూ ఎన్ సి ఆర్ నగరాలకు స్పష్టమైన, స్వచ్ఛమైన గాలిని పీల్చే, పొందే హక్కు ఉంటే ఇతర నగరాల ప్రజలకు ఎందుకు ఉండకూడదని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఏ విధానం అన్న అది పాన్ ఇండియా స్థాయిలో ఉండాలని సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని హితవు పలికింది.భారతదేశంలోని ఢిల్లీ కోసం మాత్రమే విధానాన్ని రూపొందించలేం అని జస్టిస్ గవాయ్ అన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
14-09-2025


# మైనార్టీ డిక్లరేషన్ హుళక్కేనా?



(మొదటి పేజీ తరువాయి)..

## మైనారిటీ డిక్లరేషన్ 2023ను మరిచారా?

**రఫీ యోద్దీన్ ఘోరీ రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి**



2023లో తెలంగాణ రాష్ట్ర శాసన సభకు ఎన్నికలు జరిగిన తర్వాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై అనేక వర్గాల ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. రాష్ట్ర విభజన అనంతరం తొలిసారిగా ఏర్పడిన ప్రభుత్వం గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి భిన్నంగా తమ ఆశలు, ఆశయాలు తీరుస్తుందని బలంగా నమ్మారు, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు.తెలంగాణ రాష్ట్ర ముస్లింల తక్షణావసరాలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్లో ఒక మంత్రి పదవిని, నామినేటెడ్ పదవుల్లో 10% కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులకు స్థానం కల్పించాలని కోరారు. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన, సుధీర్, సచార్ కమిటీ నివేదికలను కూలంకషంగా పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల ప్రగతికి ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు.

నాటి ఉమ్మడి ఆంధ్రా ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రులుగా పనిచేసిన కోట్ల విజయభాస్కర్ రెడ్డి, ఎన్టీఆర్, నాందేళ్ళ భాస్కరరావు, నెదురు మల్లి జనార్దన్ రెడ్డిల మంత్రివర్గాలలో ముస్లిం మైనార్టీ లకు చెందిన అభ్యర్థులకు స్థానం కల్పించకుండానే పాలన కొనసాగించారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం రాష్ట్ర క్యాబినెట్లో ముస్లిం మంత్రి ప్రాతినిధ్యం లేకుండా పాలన కోన సాగిస్తూ ఆలనాటి రికార్డును అధిక మిస్తున్నట్లు సేఫలాజిస్టులు అభిప్రాయపడుతున్నారు. ముస్లిం మైనార్టీల హక్కుల గురించి రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరిగినప్పుడల్లా ప్రభుత్వాలు కమిషన్లు కమిటీ అనివేదికలలో ఉన్న అంశాలను రిజర్వేషన్లతో ముడిపెట్టి, ఎన్నికల అనంతరం మిగతా అంశాలను పట్టించుకోకపోవడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కలిగి ఉన్న సుమారు 44 లక్షల మైనార్టీలకు నష్టం వాటిళ్ళుతుందని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీ ఉద్దీన్ ఘోరీ ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో కలిగి ఉన్న కోట్ల ఐదు రూపాయల విలువచేసే వక్ఫ్ బోర్డ్ ఆస్తుల పరిరక్షణ కోసం వక్ఫ్ బోర్డ్ కు క్వాసి జ్యుడీషియల్ అధికారులను కట్టబెడతామని ఇచ్చిన హామీలు కూడా శూన్య హస్తాలుగా మారినాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీ ఉద్దీన్ ఘోరీ ఆరోపిస్తున్నారు. అంతేగాక ప్రతి జిల్లా కేంద్రంలో ఇన్స్పెక్టర్లు లేక విలువైన ఆస్తులు ఇతర మతస్తులు ఆక్రమించుకోవడంతో అన్యాక్రాత మౌతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. అంతేగాక ప్రభుత్వం నియమించబోనున్న నామినేటెడ్ పదవులు మైనార్టీ నాయకులకు అవకాశం కల్పించడమే గాక, జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం ముస్లిం మైనార్టీలకు స్థానం కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సుమారు 18 శాతం కలిగి ఉన్న ముస్లిం మైనార్టీలకు విస్మరిస్తే జరగబోయే ఎన్నికల్లో వారి సత్తా ఏంటో చూపించబోనున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# మేడారంలో ఆధునీకరణ పనులు

**మంత్రులు,అధికారులతో పొంగులేటి సమీక్ష**

**సిఎం ఆమోదం తీసుకుని వందరోజుల్లో పూర్తి**



హైదరాబాద్ :ఆసియా ఖండంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన సమ్మక్క, సారలమ్మ దేవాలయాన్ని గిరిజన సంస్కృతి సంప్రదాయాలు వారి మనోభావాలకు అనుగుణంగా ఆధునీకరణను చేపడుతున్నామని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు ఆధునీకరణకు సంబంధించిన మాస్టర్ ప్లాన్ పై శుక్రవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎస్.సి. అభివృద్ధి మైనారిటీ– సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరామ్ నాయక్ తో కలిసి మంత్రి సమీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధునీకరణ పనులకు తుది ఆమోదం తెలిపిన తరువాత తక్షణమే పనులు ప్రారంభించి వంద రోజుల్లో పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు మంత్రులు సూచించారు. భక్తులకు మరింత సౌకర్యవంతముగా ఉండేలా చేపట్టే ఆధునీకరణ పనుల్లో గిరిజనుల సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉండాలని, ఈ విషయములో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే మేడారం ఆలయాలకు సంబంధించిన మాస్టర్ ఎ÷–లాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పరిశీలించారని, వచ్చే వారంలో ముఖ్యమంత్రి గారు స్వయంగా క్షేత్రస్థాయి పరిశీలనకు వస్తున్నందున తగు ప్రణాళికలు, సమాచారంతో సిద్దంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హ్యూమన్ ట్రాఫికంగ్ అండ్ బాండెండ్ లేబర్

**మీడియా అకాడమీ ఆధ్వర్యంలో 16న వర్క్ షాప్**

హైదరాబాద్ : తెలంగాణ మీడియా అకాడమీ మరియు ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంయుక్తంగా ఈనెల 16న ఉదయం 10:00 గంటలకు 'హ్యూమన్ ట్రాఫికింగ్ మరియు బాండెడ్ లేబర్' అంశాలపై ప్రత్యేక మీడియా వర్క్ షాప్‌ను నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమం మీడియా ప్రతినిధులకు అవగాహన పెంపొందించేలా, ఈ నేరాల తీవ్రతను అర్థం చేసుకోవడం, బాధితుల పట్ల ప్రదర్శించే వైఖరి లక్ష్యంతో ఏర్పాటు చేసారు. ఈ వర్క్ షాప్‌లో 'హ్యూమన్ ట్రాఫికింగ్ బాండెడ్ లేబర్' బాధితుల పునరావాసం, న్యాయపరమైన, సమాజపరమైన మద్దతు అంశాలపై నిపుణులు ప్రసంగించ నున్నారు. అలాగే, మీడియా పాత్ర, బాధితుల గౌరవాన్ని కాపాడుతూ సమగ్ర కథనాలను తయారు చేయడం వంటి అంశాలపై ప్రత్యేక చర్చలు జరుగుతాయి. సివిల్ సొసైటీ– ప్రతినిధులు, న్యాయ నిపుణులు, అనుభవజ్ఞులు పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. ఈ వేదిక జర్నలిస్టులు, ఎడిటోరియల్ టీంలకు అత్యంత ఉపయోగకరంగా ఉండనుంది. తెలంగాణ మీడియా అకాడమీ ఈ సమస్యపై జర్నలిజానికి అవసరమైన అవగాహనను పెంచే లక్ష్యంతో ఇటువంటి శిక్షణా కార్యక్రమాలను నిత్యం నిర్వహిస్తూ వస్తోంది. ఈ రంగంలో దేశవ్యాప్తంగా చేసిన అవిశ్రాంత సేవను మనందరికీ పరిచయం చేస్తూ, న్యాయ వ్యవస్థతో కలిసి పని చేస్తోంది. ఈ వర్క్ షాప్‌లో పాల్గొనదలచిన మీడియా ప్రతినిధులు 15న మధ్యాహ్నం 1–00 గంట వరకు తమ పేరు, సంస్థ పేరు, హోదా మరియు పని చేస్తున్న ప్రదేశంతోపాటు– తమ మొబైల్ నెంబర్ ను ఈ కార్యాలయ మేనేజర్ సెల్ నెంబర్ 7093600977 కు వాట్సాప్ ద్వారా రిజిష్టర్ చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము. ముందుగా నమోదు చేసుకున్న మొదటి 70 మంది జర్నలిస్టులకు మాత్రమే ఈ వర్క్ షాప్ లో పాల్గొనుటకు అనుమతించబడును.

# స్కూల్‌లోనే డ్రగ్స్ తయారీ

**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**

పాఠశాలలో డ్రగ్స్ తయారీని ఈగల్ పోలీసులు బట్టబయలు చేశారు, పాఠశాల కింది ఫ్లోర్‌లో తరగతు లు నిర్వహిస్తూ, పై అంతస్తులో డ్రగ్స్ తయారు చే స్తున్నారు. డ్రగ్స్ తయారీ బట్టబయలు చేయడంతో స్థానికులు ఆశ్చర్య వ్యక్తం చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.20లక్షల నగదు, కోటి రూపాయల వి లువైన ఏడుకిలోల అల్ప్రాజోలం స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం%ౌ%బోయిన్‌ప ల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓల్డ్‌బోయిన్‌పల్లి చౌరస్తాలోని మేధా పాఠశాలను రెండేళ్ల క్రితం మాలేల జయప్రకాష్ గౌడ్ లీజుకు తీసుకుని పదోతరగతి వరకు పాఠశాలను నిర్వహిస్తున్నాడు. సులభంగా డబ్బులు సంపాదించాలని ప్లాన్‌తో జయప్రకాష్ గౌడ్ తనకు తెలిసిన ఓల్డ్ బోయిన్‌పల్లికి చెందిన గౌటే మురళీ (కొరియర్ బాయ్), బోయిన్‌పల్లి హస్మత్‌పేట్‌కు చెందిన పెంటామోల్ ఉదయ్ సాయి (కారు డ్రైవర్)తో కలిసి అల్ప్రాజోలం తయారు చేసి నగరంలో కల్లు కాంపౌండ్లకు సరఫరా చేస్తున్నాడు. ముడి సరుకు రసాయన దుకాణాల్లో కోనుగోలు చేసి తీసుకుని వచ్చి పాఠశాలలోని రెండో అంతస్తులోని రెండు గదుల్లో ఆల్ప్రాజోలంను తయారు చేస్తున్నాడు. పాఠశాలలో మత్తు పదార్థాలకు తయారు చేస్తే ఎవరికీ అనుమానం రాదని తయారీ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఎల్ఎస్‌డి డ్రగ్స్ వలే కొన్నింటిని తయారు చేసి యువతకు విక్రయిస్తున్నారని, నులిపురుగుల మందులను తీసుకువచ్చి మత్తు వచ్చే విధంగా రసాయనాలను కలిపి కల్లు కౌంపౌండ్‌లకు విక్రయిస్తున్నట్లు బయటపడింది. పాఠశాల భవనంలో భారీగా మత్తు పదార్థాలు, ముడి సరుకు ఉన్నాయన్న సమాచారం మేరకు ఈగల్ టీం ఎస్పీ సీతారాం ,డిఎస్పీ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో నార్కోటిక్స్, టాస్క్‌ఫోర్స్, క్లూస్‌టీం దాడులు చేశారు. నిందితులు అల్ప్రాజోలం తయారీకి ముడిసరుకులు ఎక్కడి నుంచి కొనుగోల్ చేస్తున్నారు, ఎవరెవరికి సప్లై చేస్తున్నారనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. పాఠశాల గుర్తింపుపై చర్యలు తీసుకోవాలని విద్యశాఖకు పోలీసులు లేఖ రాయనున్నట్లు తెలిసింది. ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# రాష్ట్రంలో ఎరువుల కొరత లేదు

**అన్ని రకాల ఎరువులు సరిపడా నిల్వలు**

రాష్ట్రంలో ఎరువులకు ఎటువంటి కొరత లేకుండా అందుబాటులో ఉన్నాయని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మరోమారు స్పష్టంచేశారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. విజయవాడలోని క్యాంప్ ఆఫీస్ లో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం యూరియా, డీఏపీ, పొటాష్, కాంప్లెక్స్ ఎరువులు సహా అన్నిరకాల ఎరువులు సరిపడా నిల్వలుగా ఉన్నాయని తెలిపారు. జిల్లాల వారీగా ఎరువుల నిల్వలను పరిశీలిస్తూ, కలెక్టర్లు, వ్యవసాయ శాఖాధికారులతో ప్రతిరోజూ సమీక్షలు జరుగుతున్నాయని అన్నారు. మార్కెట్‌లో ఎరువుల కొరత లేకుండా, రైతుల అవసరాలకు అనుగుణంగా సరఫరాలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. రైతుల కోసం కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, ఒక్క రైతు కూడా ఇబ్బందులు పడకుండా చూడటమే లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. అందుకే రైతుల సమస్యల పరిష్కారం మా మొదటి కర్తవ్యం అని మంత్రి స్పష్టం చేశారు. ఎరువుల కొరత పేరుతో రైతులను మోసం చేయాలనుకునే డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అచ్చెన్నాయుడు. రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించేలా జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖాధికారులు 24 గంటలు పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని సహకార సంస్థలు, రైతు సేవా కేంద్రాలు, ప్రైవేట్ వ్యాపారుల వద్ద 82,054 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటు–లో ఉందని తెలిపారు.

# బీఎన్ఐ అతిపెద్ద ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో

- ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు
- 200కు పైగా ఎంఎస్ఎంఈల ఉత్పత్తులు, సేవల ప్రదర్శన
- దేశ, విదేశాల నుంచి సందర్శకులు
- రెండ్రోజుల్లో 20 వేల మంది విచ్చేసే అవకాశం




ప్రపంచంలో అతిపెద్ద వ్యాపార నెట్‌వర్కింగ్, వ్యాపార రిఫరల్ సంస్థ అయిన బిజినెస్ నెట్‌వర్క్ ఇంటర్నేషనల్ (బీఎన్ఐ) ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ ఎస్ఎస్ కన్వెన్షన్‌లో 'బీఎన్ఐ వాంటేజ్ గోనాట్ – 2025' పేరుతో ఏర్పాటు చేశారు. ఆ ఎంఎస్ఎంఈ ఎక్స్‌పోను శనివారం పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. బీఎన్ఐ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగే ఈ ఈవెంట్‌లో పారిశ్రామికవేత్తలు, వ్యాపార దృక్పథం కలిగిన వ్యక్తులు హాజరవుతారు. ఈ గోనాట్–2025కు భారత్, మధ్య ప్రాచ్య దేశాలు, పొరుగు దేశాల నుంచి ఇరవై వేలకు పైగా సందర్శకులు రానున్నారు. 200 పైగా ఎంఎస్ఎంఈలు తమ విభిన్న ఉత్పత్తులు, సేవలను ప్రదర్శిస్తూ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద బీఎన్ఐ రీజియన్‌గా నిలిచిన బీఎన్ఐ హైదరాబాద్, 400 పైగా పరిశ్రమల్లో 4,000 పైగా వ్యాపార యజమానులను కలిగి ఉంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎంఎస్ఎంఈ భవిష్యత్తు, దేశ నిర్మాణంలో వాటి పాత్ర, ఈ రంగాన్ని బలపరచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై డైనమిక్ ఫైర్‌సైడ్‌గా ఉంటుందన్నారు. బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక ఎక్స్‌పో మాత్రమే కాదనీ, ఇది సహకారాలకు జన్మనిచ్చే, ఆలోచనలకు రెక్కలు విప్పే ఎకోసిస్టమని అన్నారు. సరైన అవకాశాలతో, పెద్ద కలలతో గ్లోబల్ స్టేజ్‌లో నిలబడే అవకాశాన్ని అందించడం తమ లక్ష్యమన్నారు. అనంతరం లీడ్ ఆర్ బ్లీడ్ పుస్తక రచయిత, క్వాంటమ్ లీప్ లెర్నింగ్ సొల్యూషన్స్ వ్యవస్థాపకులు రాజీవ్ తల్రేజా, జూహౌ కార్పొరేషన్ ఇంజినీరింగ్, బిజినెస్ సొల్యూషన్స్ డైరెక్టర్, జూహౌ స్కూల్ ఆఫ్ లెర్నింగ్ అధ్యక్షుడు రాజేంద్రన్ దండపాని, జెట్ సెట్‌గో ఏవియేషన్ సహ వ్యవస్థాపకురాలు, సీఈఓ కనికా తెక్రివాల్ తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బేకింగ్, ఫొటోగ్రఫీ, ఫ్యాషన్ డిజైన్, ఇంటీరియర్ స్టైలింగ్, అడ్వర్టైజింగ్, ఫుడ్ ఇన్నోవేషన్ వంటి విభాగాల్లో చాప్టర్ కాంటెస్టులు, వ్యక్తిగత పోటీలు సృజనాత్మకతతో సందడిగా సాగాయి. మొదటి రోజు అజీమ్ బనాత్వాలా స్టాండ్–అప్ కామెడీ ఆకట్టుకుంది. ఉత్తమ ప్రతిభావంతులకు అవార్డ్ అందించారు. రీగల్ రెసిడెన్సెస్ టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమానికి కో–స్పాన్సర్లు ఓపీఈఐఎన్, పోకర్ణా లిమిటెడ్, లియో పాకర్స్ అండ్ మూవర్స్ ప్రయివేట్ లిమిటెడ్ గోల్డ్ స్పాన్సర్‌గా ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఎన్ఐ హైదరాబాద్ ఏరియా డైరెక్టర్ టీ.సతీష్‌కుమార్, శ్రీఆదిత్య కెడియా రియల్టర్స్ ఎల్ఎల్పీ విష్ణు కుమార్ కెడియా, ఓపీఈఐఎన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అల్లూరి శ్రీనివాస్ రాజు, క్వాంట్రా క్వార్జ్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ చంద్ర జైన్, లియో పాకర్స్ అండ్ మూవర్స్ ప్రయివేట్ లిమిటెడ్ శ్రద్ధా షా తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో జెండా ఎగరేస్తాం

**జాగృతి అధ్యక్షురాలు కవిత**

హైదరాబాద్: సింగరేణి ఎన్నికల్లో గెలవబోయేది మనమేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. సింగరేణిలో జరుగుతున్న అవినీతిపై సీబీఐకి ఫిర్యాదు చేస్తామని ఆమె తెలిపారు. హైదరాబాద్ తెలంగాణ జాగృతి కార్యాలయంలో హెచ్ఎంఎస్ – సింగరేణి జాగృతి సంయుక్త సమావేశం ఏబీ సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఇటీవల హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నికైన కల్వకుంట్ల కవిత ఈ సమావేశంలో ప్రసంగించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణిలో అవినీతి రాజ్యమేలుతోందని కవిత ఆరోపించారు. రాబోయే సింగరేణి ఎన్నికల్లో హెచ్ఎంఎస్ జెండా ఎగురబోతోందని ఆమె జోస్యం చెప్పారు. అవినీతిని కట్టడి చేయకుంటే సింగరేణి భవన్‌ను ముట్టడిస్తామని కవిత హెచ్చరించారు.

# లిక్కర్ కేసుతో సంబంధం లేదు

**తనకు లిక్కర్ అంటేనే పడదన్న చెవిరెడ్డి**

విజయవాడ:విజయవాడలో కోర్టు వద్ద మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి హల్‌చల్ చేశారు.. ఏపీ మద్యం స్కాం కేసులో అరెస్ట్ అయిన ఆయన.. అప్పటి నుంచి కోర్టుకు తీసుకొచ్చిన ప్రతీసారి.. ఏదో హల్ చల్ చేస్తూ వస్తున్నారు.. అయితే, తాను ఏ తప్పు చేయకపోయినా కేసు నమోదు చేసి జైల్లో పెట్టారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.. మీడియాలో కూడా ఇష్ట రీతిన అసత్య వార్తలు రాస్తున్నారని.. వారిపై న్యాయపోరాటం చేస్తానన్నారు చెవిరెడ్డి.. తానెప్పుడూ మద్యం వ్యాపారం చేయలేదని.. మద్యం నుంచి ఒక్క రూపాయి ఆదాయం కూడా ఆశించలేదని.. ప్రమాణానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు.. మనసా వాచా కర్మణా లిక్కర్ జోలికి ఎప్పుడు పోలేదు.. లిక్కర్ కేసుతో నాకు సంబంధం లేదని పేర్కొన్నారు. నేను ఏడో తరగతి చదివేటప్పుడే మా నాన్న తాగుడు వల్ల మా అమ్మ ఆత్మహత్య చేసుకుంది.. ఇదే తాగుడు వళ్ల మా నాన్న చనిపోయాడు.. తాడుగుతోనే మా తమ్ముడు చనిపోయాడు.. దాంతో.. నేను లిక్కర్‌ను ధ్వేషిస్తాను.. లిక్కర్ జోలికి పోను అన్నారు చెవిరెడ్డి.. చిన్నప్పటి నుంచి ఇది ఉద్దేశంతో ఉన్నాను.. లిక్కర్ ని ద్వేషించే నన్ను లిక్కర్ కేసులో అరెస్ట్ చేయడం నాకు బాధేసింన్నారు.. పత్రికల్లో విచక్షణారహితంగా అసత్యాలు రాస్తున్నారు..10 శాతం తప్పు చేస్తే 90 శాతం యాడ్ చేయండి.. కానీ, 100 శాతం యాడ్ చేయొద్దు అని సూచించారు.. మనసుకు బాధ వేస్తుంది.. అరెస్టు చేసినందుకు బాధ లేదు.. లిక్కర్ కేసులో అరెస్ట్ చేసినందుకు బాదేస్తుందన్నారు.. 13 ఏళ్లుగా వేద పాఠశాల నడుపుతున్న.. 160 మంది పిల్లలు చదువుతున్నారు. తాగుడు వ్యాపారం చేస్తే నైతికగా హక్కు కోల్పోతాం.. ఇది ధర్మం కూడా కాదన్నారు. ప్రతి మనిషి బతకాలంటే వ్యాపారం చేయాలి. నేను వ్యాపారం చేసుకుంటున్నాను.. లిక్కర్ తో సంబంధం ఉండి.. పెట్టు–బడి పెట్టినా.. ఆస్తులు అటాచ్‌మెంట్ కాదు స్వాధీనం చేసుకోండి అని సవాల్ చేశారు.. కానీ, లిక్కర్ తో సంబంధం లేకుండా మా వ్యాపారం మీద, మా కొడుకు మీద పడుతున్నారు.. ఇది న్యాయం కాదు.. దేవుడు ఉన్నాడు అన్నారు..

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి : ఎంఆర్పీఎస్



**టైమ్స్ ఆఫ్ వార్త–చౌటుప్పల్**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా వికలాంగులకు రూ.6,000, చేయూత పెన్షన్ దారులకు రూ.4,000 పెన్షన్ ఇవ్వాలని హామీ ఇచ్చి ఇప్పటికీ అమలు చేయకపోవడంపై ఎంఆర్పీఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కండరాల క్షీణతతో మంచానికే పరిమితమైన వికలాంగులకు రూ.15,000 పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. శనివారం చౌటుప్పల్ మార్కెట్‌యార్డు హాల్‌లో ఎంఆర్పీఎస్ మండల కమిటీ సమావేశం జరిగింది. మండల అధ్యక్షుడు బొడ్డు శ్రవణ్‌కుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "వికలాంగులు, చేయూత పెన్షన్ దారులకు హామీలు అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదలము. ఈనెల 15న మండల రెవెన్యూ కార్యాలయాలను దిగ్బంధనం చేస్తాం. 20న గ్రామపంచాయతీల ముందు దీక్షలు చేపడతాం. వేలాదిమంది వికలాంగులు, పెన్షన్ దారులు కాంగ్రెస్‌తో ప్రత్యక్ష యుద్ధానికి సిద్ధమవుతున్నారు" అని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండి వైఖరి వదలి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని, హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు, వికలాంగుల సంఘ ప్రతినిధులు లిలిచీమకండ్ల శ్రీనివాస్, ఎర్ర వీరయ్య, ఎర్ర శంకర్, దొనకొండ కిరణ్‌కుమార్, గద్దం ప్రభాకర్‌లిలి తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999